విద్యాలయాలలో మతోన్మాద భావజాలాన్ని పెంచి పోషిస్తున్న కేంద్ర ప్రభుత్వం



ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రసాద్

నవతెలంగాణ మెదక్ రూరల్

'విద్యాలయాలలో మతోన్మాద భావజాలలను కేంద్ర ప్రభుత్వంపెంచి పోషిస్తున్నది. విద్యార్థులు, యువకులు మత్మోమదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి' ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రసాద్ అన్నారు. శనివారం మండల పరిధిలోని మంభోజిపల్లి గీత హై స్కూల్ ఆవరణలో ఎస్ఎఫ్ఐ మహాసభలకు ముఖ్యఅతిథిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బి ప్రసాద్ మాట్లాడుతూ దేశం బీజేపీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక నూతన విద్యా విధానం 2020ని విద్యాలయాల్లోకి తీసుకురావడంతో విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. నూతన విద్యా విధానం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందన్నారు. నూతన విద్యా విధానం రద్దు చేసే వరకు ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. విద్యారంగంపై ఆర్ఎస్ఎస్ డైరెక్షన్లో బిజెపి దాడి చేస్తుందన్నారు. దేశంలో విద్యను మూఢత్వంలోకి నెట్టి విద్యలో కషాయీకరణ పెంచే ప్రయత్నం జరుగుతోందన్నారు. జాతీయోద్యమ వీరులు, హిందు, ముస్లిం ఐక్యతను, గాంధీ హత్య లాంటి సబెక్టులు, డార్విన్ సిద్ధాంతం తొలగించడం వల్ల ఈ దేశ విద్యార్థులు సైన్స్ పాఠ్యాంశాలును మళ్లీ పాత పద్దతిలో విశ్వాసాలు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. మళ్లీ డార్విన్ పాఠాన్ని పునరుద్దరణ చేయాలన్నారు. సైన్స్ చరిత్ర లేకపోతే ఈ దేశానికి భవిష్యత్ లేదన్నారు. తొలగిస్తున్న పాఠాలును పునరుద్దరణ చేయాలని కోరుతు విద్యాలయాల్లో కాషాయకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ పూజ జిల్లా అధ్యక్షు కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం 4 జూన్ 2023

తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం













- రాష్ట్ర వ్యవసాయశాఖ కమిషనర్ రఘునందన్‌రావు

నవ తెలంగాణ నర్సాపూర్

పది సంవత్సరాల క్రితం రైతులకు ఎరువులు, విత్తనాలు కావాలంటే చెప్పులను క్యూలో ఉంచి నంబర్ వచ్చిన తర్వాత పోలీస్ స్టేషన్‌కు వెళ్లి చిట్టీ తీసుకుని ఎరువులు తెచ్చుకున్నారని, గతంలో ఎట్లుండే.. ఇప్పుడేట్ల ఉందో గమనించాలని రాష్ట్ర వ్యవసాయశాఖ కమిషనర్ మణికొండ రఘునందన్‌రావు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రెండో రోజు నిర్వహించిన రైతు దినోత్సవ వేడుకలలో మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని గోమారం గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతువేదిక ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ తెలంగాణలో అమలు చేస్తున్న రైతుబంధు పథకాన్ని కేంద్ర ప్రభుత్వం కొంత మార్పులు చేసి అన్ని రాష్ట్రాలలో కొనసాగిస్తోందన్నారు. అనంతరం పంటల క్యాలెండర్‌ను అధికారులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షులు, శివ్వంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ చారి, ఉపతహసీల్దార్ ప్రభుదాస్, ఆత్మకమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, సర్పంచులు లావణ్య మాధవరెడ్డి, ఆలేటి శ్రీనివాస్ గౌడ్, ఏనుగు అశోక్ రెడ్డి, చిట్యాల లక్ష్మీ బాలపోచయ్య, ఏనుగు సుధాకర్ రెడ్డి, బోల్ల భారతి బిక్షపతి, ఎంపీటీసీ నర్సింహారెడ్డి, ఉపసర్పంచ్ కాముని శ్రీనివాస్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేగుంట: రైతులకు నాణ్యమైన విత్తనాలు హైదరాబాదులోని రాజేంద్రనగర్ నుంచి సరఫరా చేస్తున్నామని మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. చేగుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అధ్యక్షతన దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన రైతు దినోత్సవ వేడుకలకు హాజరయ్యారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జడ్పీటీసీ శ్రీనివాస్, సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, ఎంపీటీసీ లు అయిత వెంకటలక్ష్మి, మేండే శోభ, భక్కి లక్ష్మీ రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రవీణ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు వెంగళరావు, సర్పంచులు నిర్మల సత్యం, మార్కెట్ కమిటీ సెక్రటరీ మధురిక, ఈశ్వర్, వ్యవసాయ విస్తరణ అధికారి మాధవి, సిద్ధిరాములు పాల్గొన్నారు.

నవతెలంగాణ ములుగు: మండల పరిధిలోని ములుగులో రైతువేదికలలో నిర్వహించిన తెలంగాణ రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అడిషనల్ కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఏఎంసీ చైర్మన్ ఎండి జహంగీర్ పిఏసిఎస్ చైర్మన్ బట్టు అంజిరెడ్డి రాష్ట్ర యువత విభాగం అధ్యక్షుడు జుబేర్ పాషా, మొలుగు తాహసిల్దార్ ప్రవీణ్ రెడ్డి లు హాజరయ్యారు. ఏఎంసీ చైర్మన్ జహంగీర్ పిఏసిఎస్ చైర్మన్ అంజి రెడ్డి, సమన్వయ అధ్యక్షుడు నర్సింహారెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ కోడూరు భూపాల్ రెడ్డి ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి ఎంపిటిసి హరిబాబు, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు గంగిశెట్టి గణేష్ గుప్తా పాల్గొన్నారు.

నవ తెలంగాణ దుబ్బాక/దుబ్బాక రూరల్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను మండల పరిధిలోని గంభీర్ పూర్ రైతు వేదికలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. క్లస్టర్ పరిధిలోని శిలాజినగర్, వెంకటగిరి తండా, పోతారం, గంభీర్ పూర్ సర్పంచ్లు మాడూరి శ్రీనివాస్, పాతులోత్ పెంటమ్మ బాలకిషన్, గడీల జనార్ధన్ రెడ్డి, కరికే భాస్కర్ లతో కలిసి ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి అధ్యక్షతన ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ పంచాయతీరాజ్ ఏఈ రిజ్వాన్ రైతుల పట్ల ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సంక్షేమ పథకాలను రైతులకు వివరించారు. రైతు సమన్వయ సమితి నీరటి నర్సింలు, ఏఈఓ, పంచాయతీ కార్యదర్శులు వజ్ర, చంద్రం పాల్గొన్నారు.

నవతెలంగాణ ములుగు: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రైతు దినోత్సవాన్ని స్థానిక కొండ లక్ష్మణ్ తెలంగాణ విశ్వవిద్యాలయం ములుగులోని పోస్ట్ గ్రాడ్యుయేట్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. డీన్ ఆఫ్ హార్టికల్చర్ డాక్టర్ కిరణ్ కుమార్ హాజరయ్యారు. డి వీరప్రసాద్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ శ్రీనివాస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీనారాయణ డాక్టర్ మల్లేష్ సింధుజ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ రాయపోల్: స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసి అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఎంపీపీ కల్లూరు అనిత శ్రీనివాస్, జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, ఏఎంసి చైర్ పర్సన్ ఇప్ప లక్ష్మి, రైతుబంధు మండలాధ్యక్షుడు మున్న అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రాయపోల్, మంతూర్, ఆరేపల్లి వడ్డేపల్లి క్లస్టర్ రైతు వేదికలలో రైతు దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మున్నయ్య, ఏపీఎం దుర్గాప్రసాద్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి, టిఆర్ఎస్ మండల అధక్షుడు వెంకటేశ్వర శర్మ, కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్, ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు లక్ష్మణ పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట: రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు మళ్లించిన ముఖ్యమంత్రి కేసీఆర్ అని రైతు బంధు మండల అధ్యక్షుడు బోధనం కనకయ్య అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రం నుండి రైతు వేదిక వరకు క్లస్టర్ పరిధిలోని సర్పంచ్‌లు, రైతులు, అధికారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పాగాల కొండల్ రెడ్డి, మంగ రేణుకా నర్సింలు,ఎం.ప్రేమల చంద్రా రెడ్డి, అప్పనపల్లి శ్యామల అంజనేయులు ఎంపీటీసీ సూతరి లలిత రమేష్,ఇంచార్జ్ ఎంపీడీ వో శ్రీనివాస్ పాల్గొన్నారు.

నవతెలంగాణ దుబ్బాక/దుబ్బాక రూరల్: రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది వేడుకల్లో భాగంగా శనివారం అక్బర్ పేట-భూంపల్లి మండల పరిధిలోని పోతారెడ్డిపేట రైతు వేదికలో రైతు దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. క్లస్టర్ పరిధిలోని చిన్న నిజాంపేట, రామేశ్వరంపల్లి, తాళ్లపల్లి, నగరం, పోతారెడ్డిపేట గ్రామాల సర్పంచ్లు షేర్ల రచన కైలాష్, ఆరుట్ల స్వరూప,పల్లె సుగుణ, పుట్లగారి శంకరయ్య,ఉప సర్పంచ్ రవి చారి, ఏఎంసీ చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ,ఎంపీటీసీల ఫోరం దుబ్బాక మండలాధ్యక్షుడు మంద చంద్రసాగర్, స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో భాస్కర శర్మ, ఏఈవో అనూష, పంచాయతీ కార్యదర్శులు హరీష్, మల్లేశం మాట్లాడారు. ఏఎంసి డైరెక్టర్ దేవరాజు,బిఆర్ఎస్ అక్బర్ పేట-భూంపల్లి మండలాధ్యక్షుడు జీడిపల్లి రవి,ఎర్రోళ్ల రాజు పాల్గొన్నారు.

నవతెలంగాణ దుబ్బాక రూరల్ : రైతు హితమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని తిమ్మాపూర్ ఎంపీటీసీ రామవరం మాధవి చంద్రశేఖర్ రెడ్డి, ఏఎంసీ చైర్పర్సన్ చింతల జ్యోతి అన్నారు.

శనివారం మండలంలోని తిమ్మాపూర్ రైతు వేదికలో జరిగిన రైతు దినోత్సవ వేడుకల్లో వారు మాట్లాడారు. ఏఎంసీ చైర్పర్సన్ చింతల జ్యోతి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలిపారన్నారు. క్లస్టర్ పరిధిలోని తిమ్మాపూర్, పద్మనాభునిపల్లి, అప్పనపల్లి, హసన్ మీరాపూర్ రైతులు, ఏవో ప్రవీణ్ కుమార్ ,ఏఈవో చైతన్య పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట: తెలంగాణ రైతు సంక్షేమ కార్యక్రమాలు దేశానికే ఆదర్శమని వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం పెద్దామాసాన్‌పల్లి క్లస్టర్ పరిధిలోని రైతు వేదికలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ లు మెట్టు వరలక్ష్మి స్వామి, కుంభం శారద రగోత్తం రెడ్డి,సిరినేని గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీలు వేల్పుల స్వామి, మష్టి సుమలత కనకయ్య, ఎపిఎం ముగ్దుమ్ అలీ,ఎఎంసి డైరెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి,పిఏసీఎస్ డైరెక్టర్ శ్రీధర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-కోహెడ: రాష్ట్ర అవతరణ ఉత్సవాలలో భాగంగా శనివారం రైతులు, కార్మికులతో కలిసి మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలలో రైతు వేదికల వద్ద సహాపంక్తి భోజనాలు చేశారు. బస్వాపూర్ గ్రామంలో ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్, మండల కేంద్రంలో ఫ్యాక్స్ ఛైర్మన్ పెర్యాల దెవేందర్‌రావు మాట్లాడారు. రైతుబంధు మండల అధ్యక్షుడు పెర్యాల రాజేశ్వర్‌రావు, సర్పంచ్‌లు ఎడబోయిన సత్తయ్య, తైదల రవీందర్, సంపతి తిరుపతిరెడ్డి, కన్నం లక్ష్మిరాజు, లావుడ్య సరోజనదెవేందర్, ఎంపీటీసీ కొడముంజ మల్లవ్వ రాజు, మండల వ్యవసాయ అధికారి భోగేశ్వర్, ఏఈవో కీర్తిన, నాగసముద్రాల ఉపసర్పంచ్ చామంతుల లత పాల్గొన్నారు.

నవ తెలంగాణ-దౌల్తాబాద్ : దశాబ్ది ఉత్సవాల పేరుతో గ్రామాల్లోకి వెళ్లాలని సీఎం కేసీఆర్ చేస్తున్న ప్రయత్నాలు బెడిసికొడుతున్నాయి. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండల వ్యాప్తంగా దౌల్తాబాద్, తిర్మలాపూర్, ముబారాస్ పూర్, దొమ్మాట క్లస్టర్లలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. దౌల్తాబాద్ క్లస్టర్లో జెడ్పీటీసీ రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ రహీమొద్దీన్, వైస్ ఎంపీపీ అల్లి శేఖర్ రెడ్డి, తిర్మలాపూర్ క్లస్టర్లో ఏఎంసీ చైర్పర్సన్ ఇప్ప లక్ష్మి, పీఏసీఎస్ ఛైర్మన్ వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ వేమ శ్రీనివాస్, ముబారాస్ పూర్ క్లస్టర్లో రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు తుమ్మ స్టీవెన్ రెడ్డి, దొమ్మాట క్లస్టర్లో ఎంపీపీ గంగాధరి సంధ్య హాజరయ్యారు. బీఆర్ఎస్ పాలనలో వ్యవసాయరంగంలో చేసిన అభివృద్ధి, రైతు సంక్షేమ పథకాలను వివరించారు.

నవతెలంగాణ-గుమ్మడిదల

'ఎద్దు ఏడ్చిన ఎవుసం.. రైతు ఏడ్చిన రాజ్యం ఎప్పుడూ బాగుపడవు' అని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. అత్యాధునిక పరికరాలతో కూరగాయ, వ్యవసాయ వంటలు పండించడం గుమ్మడిదల రైతులతోనే సాధ్యపడుతుందని వారిని అభినందించారు. గుమ్మడిదల మండల కేంద్రంతోపాటు కానుకుంట క్లస్టర్ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదిక వద్ద శనివారం ఏర్పాటు చేసిన దశాబ్ది ఉత్సవాలల్లో ఎమ్మెల్యే పాల్గొని మట్లాడారు. రాష్ట్రం ఏర్పడక ముందు.. ప్రస్తుతం ఉన్న అభివృద్ధిని ప్రజలు పరిశీలించాలన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబీమా, రైతుబంధు, ఉచిత విద్యుత్, మిషన్ భగీరథ తాగునీరు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లాంటి ఎన్నో పథకాలు నేడు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ జిల్లా అధికారి శ్రీనివాస్ రావు, దశాబ్ది ఉత్సవాల ప్రత్యేక జిల్లా అధికారి అరుణ్ కుమార్, పటాన్చెరువు మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, నియోజకవర్గం ఆత్మ చైర్మన్ గడీల కుమార్ గౌడ్, ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పిటిసి కుమార్ గౌడ్, ఎంపీపీ ఉపాధ్యక్షురాలు నక్క మంజుల వెంకటేష్ గౌడ్, మండల రైతుబంధు కోఆర్డినేటర్ పి సంజీవరెడ్డి, డీఏవో జి నరసింహారావు సంగారెడ్డి, ఏడిఏ పటాన్చెరు బి జె సురేష్, సర్పంచ్ బేకు నీలమ్మ, చిమ్ముల నరసింహారెడ్డి, ఎంపీటీసీ కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి,బుద్దుల పార్వతమ్మ, సర్పంచులు, తహసీల్దార్, ఎంపీడీఓ, పలు శాఖల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.













పొయ్యిలో నీళ్లు పోసి..

- కూరగాయలను పారేసి రైతుల నిరసన
- 284 సర్వే నెంబర్ సమస్య పరిష్కారమయ్యే సంబరాలు వద్దు
- రైతులకు ఒక న్యాయం.. నాయకులకు ఒక న్యాయమా?
- దశాబ్ది ఉత్సవాలు జరిగితే ఆత్మహత్యలకైనా సిద్ధమే

మహమ్మద్ నగర్ రైతు వేదిక వద్ద రైతుల ఆందోళన

నవతెలంగాణ కౌడిపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు దినోత్సవ వేడుకలు శనివారం ప్రారంభం కాగానే కౌడిపల్లి మండలం మహమ్మద్ నగర్ గ్రామంలో అధికారులకు ఛేదు అనుభవం ఎదురైంది. మూడు తరాల నుండి 284 సర్వే నెంబర్‌లో సాగు చేస్తున్న భూమి ధరణి పోర్టల్‌లో వేరే వారి పేరుపై నమోదు కావడంతో శనివారం రైతులు ఆందోళనకు దిగారు. 284 సర్వే నెంబర్ లో 1100 ఎకరాల భూమి ఉంది. అడవి భూమి 220, అసైన్మెంట్ 700, పట్టా 75 ఎకరాలు ఉంది. 75 ఎకరాల్లో దాదాపు 60 మందికి పైగా రైతులు గత కొన్ని తరాలుగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుతం ఫాతిమా బేగం 1961లో వేరే వ్యక్తులకు అమ్మేసి పోయింది. ప్రస్తుతం మళ్లీ ధరణిలో రెవెన్యూ అధికారుల చేతివాటంతో తరాల నుండి పండిస్తున్న రైతుల భూములు భూమి నాదే అంటూ కబ్జాదారులతో అధికారులు చేతులు కలుపుతున్నారంటూ రైతులు ఆందోళన దిగారు. అనంతరం టీఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలు నిర్వహించవద్దని వంద మంది రైతులు కుటుంబ సభ్యులతో వచ్చి వేసిన టెంట్లను కూలగొడుతూ, వంట చేసే పొయ్యిలో ట్యాంకర్ నీళ్లతో ఆర్పేశారు. కూరగాయలను తీసేశారు. సమస్యను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం చేయకుండా బడా నాయకులకు పొజిషన్ చూపించటం ఏంటంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇక్కడే ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. సంఘటనా స్థలానికి ఎస్ఐ శివప్రసాద్ రెడ్డి, సీఐ షేక్ లాల్ మదర్, తహసీల్దార్ కమలాద్రి చేరుకుని రైతులతో మాట్లాడారు. సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు. సమస్య తీరే వరకు ఊరుకునేది లేదంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులతో సర్పంచ్ మాట్లాడారు. సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేయాలని వివరించారు.



ఎమ్మెల్యే స్పందిస్తూ నెల రోజుల్లో సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సమస్య పరిష్కరించకపోతే సర్పంచ్, వార్డ్ మెంబర్లు కలిసికట్టుగా రాజీనామా చేస్తామని రైతులకు హామీ ఇవ్వడంతో శాంతించారు. అనంతరం దశాబ్ది ఉత్సవాలు కార్యక్రమం నిర్వహించాడు. కార్యక్రమంలో ఎంపీపీ రాజు నాయక్, సర్పంచ్ దివ్య మైపాల్ రెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామారావు, గ్రామాల సర్పంచులు ఉన్నారు.

ఇది దళారుల రాజ్యం

- తరుగు పేరుతో 5 కిలోల కటింగ్
- సకాలంలో లారీలు రావడం లేదని ఆవేదన
- రైతువేదికలో అధికారులను ప్రశ్నించిన రైతులు

నవతెలంగాణ దుబ్బాక రూరల్

దుబ్బాక మండలంలోని తిమ్మాపూర్ రైతు వేదికలో శనివారం నిర్వహించిన రైతు దినోత్సవంలో రైతులు అధికారులను నిలదీశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులకు గురి చేస్తున్నా ఎవ్వరూ పట్టించుకోవడం లేదని వాపోయారు. తరుగు పేరుతో 5 కిలోల కటింగ్ చేస్తున్నారని తెలిపారు. సకాలంలో లారీలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హసన్ మీరాపూర్ రైతులు కనకచలం, నరేష్ తదితరులు మాట్లాడుతూ యాసంగిలో నష్టపోయిన రైతులకు పరిహారం ఎప్పుడు అందుతుందన్నారు. ఐకేపీ కొనుగోలు సెంటర్లలో కొనుగోలు చేస్తున్న ధాన్యం రైస్ మిల్లుల వద్ద ఆగిపోయిందన్నారు. సకాలంలో లారీలు లేక కొరత, జాప్యం అవుతోందన్నారు. రైతు రాజ్యం కాదు దళారుల రాజ్యం అంటూ రైతులంతా అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచులు మంజుల,పర్శారాములు, తిమ్మాపూర్ ఉప సర్పంచ్ బాబు, ఏఎంసీ డైరెక్టర్ లింగం, రైతుబంధు సమన్వయ కమిటీ సభ్యులు సైదుగారి ఎల్లం, రైతు బంధు కోఆర్డినేటర్ నర్సారెడ్డి, రైతుబంధు విలేజ్ కోఆర్డినేటర్ నరేష్, రైతులు, సెక్రటరీలున్నారు.





రైతు దినోత్సవాన్ని అడ్డుకున్న కాంగ్రెస్

నవతెలంగాణ నర్సాపూర్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా. శనివారం రైతు దినోత్సవంలో భాగంగా నర్సాపూర్‌లోని రైతు వేదిక ప్రారంభోత్సవంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. రైతు వేదికను ప్రారంభిస్తున్న సమయంలో కాంగ్రెస్ నాయకులు వచ్చి సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఆగ్రహించిన బీఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఇరు పార్టీల నాయకులు ఒకరినొకరు తోసుకున్నారు. సీఐ షేక్ లాల్ మదార్, ఎస్సై శివకుమార్ తమ సిబ్బందితో వచ్చి ఇరు పార్టీల నాయకులకు సర్దిజెప్పే ప్రయత్నం చేశారు. రైతులు ఇబ్బందులు పడుతుంటే రైతు వేదిక ప్రారంభోత్సవాలు అవసరమా అని కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ నాయకులు, రైతులు ప్రధాన రోడ్డుపై బైఠాయించారు. సీఐ షేక్ లాల్ మదర్ జోక్యం తీసుకొని అధికారులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు సమస్య పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని చెప్పినా వినకుండా రోడ్డుపై ధర్నా చేశారు. టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడుతో పాటు కాంగ్రెస్ నాయకులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

రోడ్డుపై బైఠాయించిన ఎంపీపీ జ్యోతి

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు వేదికల ప్రారంభోత్సవానికి ఎంపీపీ జ్యోతిని ఆహ్వానించారు. ఆమె రాకముందే జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ రైతు వేదికను ప్రారంభించారు. దీంతో ఎంపీపీ జ్యోతి ఆగ్రహించారు. రైతు వేదిక ప్రారంభోత్సవానికి ఆహ్వానించి తాను రాకముందే ప్రారంభించడం ఎంతవరకు సమంజసమన్నారు. తనను ఎందుకు పిలిచి అవమానపరిచారని నిరసిస్తూ రైతు వేదిక ఎదురుగా ఉన్న రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. దీంతో కొద్దిసేపు ట్రాఫిక్ అంతరాయం కలిగింది. అక్కడే ఉన్న సిఐ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్‌కు నచ్చే చెప్పినా వినకపోవడంతో మహిళ పోలీసుల చేత అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు.

ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు













నవ తెలంగాణ - సిద్దిపేట

నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, పట్టణంలో మంత్రి హరీష్ రావు జన్మదినం సందర్భంగా ప్రజలు, నాయకులు, ప్రజాప్రతినిధులు శనివారం ఉత్సవాలను నిర్వహించారు. సిద్దిపేట మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట పత్తి మార్కెట్ యార్డ్‌లో రైతు దినోత్సవం సందర్భంగా ధాన్యంతో సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు చిత్ర పటాలను రూపొందించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పట్టణంలోని దేవాలయాలలో, మసీదులో, చర్చిలో నాయకులు ప్రత్యేక ప్రార్థనలు, మంత్రి క్యాంపు కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. నర్సాపూర్ చౌరస్తా, బిజెఆర్ చౌరస్తా, ముస్తాబాద్ చౌరస్తా వద్ద అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. అభిమానులు 51 కిలోల కేకును కట్ చేశారు. పట్టణంలోని వాడవాడలా కౌన్సిలర్లు, అభిమానులు ప్రత్యేక పూజలు చేస్తూ, కేకులను కట్ చేస్తూ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల కేక్ కట్ చేశారు. ఆటో క్రెడిట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటోలతో భారీగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రాజనర్సు, కొండం సంపత్, మచ్చ వేణుగోపాల్, పాల సాయిరాం, మల్లికార్జున్, మోయిజ్, శ్రీహరి, నాయకం లక్ష్మణ్, వజీర్, చంద్రము, శేఖర్, ఎల్లం, సురేష్, ఆనంద్ పాల్గొన్నారు.


నవతెలంగాణ- గజ్వేల్: తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు జన్మదిన సందర్భంగా హైదరాబాదులో ఆయనను కలిసి నాచారం టెంపుల్ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్ల జీవించాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. మంత్రిని కలిసిన వారిలో జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, గ్రంధాల సంస్థ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు జన్మదిన సందర్భంగా హైదరాబాద్లో కలిసి తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

నవ తెలంగాణ - సిద్దిపేట: మంత్రి హరీష్ రావు జన్మదిన సందర్భంగా చల్ల శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో విద్యార్థుల చేత కేక్ కట్ చేశారు. కళాశాల ప్రిన్సిపల్ సునీత రెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు. అదేవిధంగా టి హెచ్ ఆర్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కేక్ కట్ చేశారు.

నవ తెలంగాణ కొండపాక : తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు మండల పరిధిలోని గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు ఆరేపల్లి మహదేవ్ గౌడ్ రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ దుర్గయ్య బాలాజీ నాగులు కనకరాములు పాల్గొన్నారు

నవ తెలంగాణ - సిద్దిపేట: ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు జన్మదిన సందర్భముగా వైశ్య సంక్షేమ సమితి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, సభ్యులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సంక్షేమ సమితి అధ్యక్షుడు అనిల్ శ్రీనివాస్ ,గంప శ్రీనివాస్ లు మాట్లాడుతూ వైశ్య సంక్షేమ సమితి భవన నిర్మాణానికి మంత్రి ఆర్థిక సహకారాన్ని అందించారని అన్నారు. ఎప్పుడు ఏ ఆర్యవైశ్యునికి ఇబ్బంది కలిగిన ఆదుకున్న నాయకుడని కొనియాడారు. సిద్దిపేట అభివృద్ధి తో పాటు ప్రజల సంక్షేమానికి పాటుపడిన నాయకుడు హరీష్ రావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కొమురవెల్లి అంజన్న, అయితా రత్నాకర్, నందిని శ్రీనివాస్, గంప రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 2
సంగారెడ్డి
ఆదివారం 04 జూన్ 2023



రైతు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర


నవతెలంగాణ-పటాన్‌చెరు



రైతు పండించిన ప్రతీ గింజకు గిట్టుబాటు ధర కల్పిస్తూ కేసీఆర్ రైతు పక్షపా తిగా మారాడని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామంలో రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రైతుకు నిత్యం ఉపయోగపడే ట్రాక్టర్ నడుపుతూ అందరినీ అలరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక రైతుబంధు ద్వారా సంవత్సరానికి ఎకరాకు రూ.10 వేలు అందిస్తున్నా రన్నారు. అనుకోకుండా మృతి చెందిన రైతులకు రైతు బీమా చేయూతనిస్తున్నదన్నారు. పండించిన ప్రతీ గింజనూ కూడా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. ఇలాంటి ప్రభుత్వాన్ని రైతులు వదులుకోబోరని అండగా ఉండి మళ్ళీ గెలిపించుకుంటారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కవిత, వార్డు సభ్యులు మురళీ,ఆంజనేయులు,రైతులు ఎస్ ఎం ఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ అభివృద్ధికి బాగారెడ్డి కృషి ఎనలేనిది

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ అభివృద్ధికి బాగారెడ్డి చేసిన కృషి ఎనలేనిదని టీపీసీసీ నాయకులు వై.నరోత్తం అన్నారు. శనివారం బాగారెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన ఇంటి వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గల్లీ నుండి ఢిల్లీ వరకు ఎదిగిన నాయకుడు బాగా రెడ్డి అని అన్నారు. ఆయన ఉమ్మడి మెదక్ జిల్లా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎన్నో సేవలు చేశారన్నారు. బాగారెడ్డి చనిపోయినప్పటికీ ఇంకా ప్రజల మనసులో ఆయన దాగి ఉన్నారన్నారు. అనంతరం బాగా రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బాగా రెడ్డి తనయుడు మాజీ డీసీసీబీ చైర్మెన్ జైపాల్ రెడ్డి .మల్చల్మ సర్పంచ్ పాండురంగారెడ్డి, కోహిర్ జెడ్పీటీసీ రాందాస్, ఝరాసంగం ఎంపీపీ దేవదాస్ ,ఝరాసంగం పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పాటిల్, పార్టీ నాయకులు శివాజీ రావు, భాస్కర్ రెడ్డి ,గోవర్ధన్ రెడ్డి, భాస్కర్ యాదవ్, అడవి రెడ్డి, సద్రుద్దీన్ గౌరీ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకునేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

నవతెలంగాణ-మునిపల్లి



రైతులను అన్ని విధాల ఆదుకుంటున్నది కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వమేనని జడ్పీటీసీ పైతర మీనాక్షి సాయికుమార్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు దినోత్సాన్ని పురస్కరించుకొని మండలంలోని బుదేరా రైతు వేదికలో నిర్వహించిన రైతు దినోత్సవ వేడుకల్లో జెడ్పీటీసీ పాల్గొన్నారు. అంతకు ముందు ఎద్దుల బండిపై ఎక్కి ర్యాలీగా వెళ్లారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గత ప్రభుత్వాల కాలంలో రైతులకు అన్యాయం జరిగిందని గుర్తు చేశారు. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. రైతుబంధు, రైతు ఏ కారణంతోనైనా మృతి చెందితే రైతుబీమా పథకాలు రైతు కుటుంబాలను ఆదుకుంటున్నాయన్నారు. అలాగే 24గంటల ఉచిత కరెంట్ అందిస్తూ ఆదుకుంటున్న రైతు బాంధువుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దశరథ్, సర్పంచులు. ఎంపీటీసీలు జాస్మిన్, కీర్తికుమారి, గౌరమ్మ, శివలీల, నాయకులు సుభాష్, యాదయ్య గౌడ్, బాగయ్య, చంద్రన్న, నాగన్న, బస్వరాజ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగుడికి సాయం



నవతెలంగాణ-హత్నూర

రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకుని భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బి.వి.శివశంకర్ రావు ఆధ్వర్యంలో వికలాంగుడికి ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని సాదుల్లా నగర్ గ్రామానికి చెందిన చెక్కల లక్ష్మణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయి నడవడానికి ఇబ్బంది పడుతున్నాడు. అయితే అతనికి కృత్రిమ కాలు పరికరం కోసం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంత్రి జన్మదినం సందర్భంగా అందజేసినట్టు శివశంకర్‌రావు తెలిపారు. అనంతరం కేక్‌కట్ చేసి హరీశ్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాదుల్ల నగర్ సర్పంచ్ భాస్కర్ గౌడ్, నల్లోల్ల ఎల్లయ్య, కొండగళ్ల రవి, నల్లుల నగేష్, మన్నె దశరథ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

హెూప్ ఆసుపత్రిలో బ్రెయిన్ ట్యూమర్‌కు చికిత్స

నవతెలంగాణ-సంగారెడ్డి



మెదడు కణితులు పిల్లల్లో సంక్లిష్టంగా ఉంటాయి. కొన్నిసార్లు ప్రాణాంతకంగా మారతాయి. వీటికి చికిత్స ఖర్చు కూడా చాలా ఎక్కువగా ఉంటుంది. దీంతో చాలా మంది పేదలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. అయితే సంగారెడ్డిలోని హూ హెూప్ ఆసుపత్రిలో చాలా తక్కువ వైద్య ఖర్చులతో సంక్లిష్టమైన మెదడు కణితులను తొలగించారు. వివరాల్లోకి వెళ్తే.. పుల్కల్ మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన రోహిత్ అనే ఆరేండ్ల బాలుడు 8 సెంటీమీటర్ల పరిమాణంలో ఉన్న బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుత ఎన్నాడు. ఆ బాలుడిది నిరుపేద కుటుంబం కావడంతో.. హైదరాబాదులో ఖరీదైన చికిత్సను భరించలేని దుస్థితి. అయితే హెూప్ ఆసుపత్రిలో న్యూరో సర్జన్ డా.కృష్ణమూర్తి ద్వారా చాలా తక్కువ ఖర్చులో బాలుడికి విజయవంతంగా ఆపరేష న్ చేసి కణితులు తొలగించారు. ప్రస్తుతం ఇప్పుడు బాలుడు ఆరోగ్యంగా ఉన్నాడు. కాగా రోహిత్ తండ్రి పాపయ్య డా.కృష్ణమూర్తి బృందానికి ధన్యవాదాలు తెలిపారు. అదే సమయంలో సంగారెడ్డిలోని రాజంపేట గ్రామానికి చెందిన చి.లక్ష్మణ్ అనే యువకుడి పెద్ద కణితిని తొలగించడానికి 5 గంటల సమయం పట్టినట్టు డాక్టర్ కృష్ణమూర్తి బృందం తెలిపారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు హెూప్ ఆసుపత్రి సేవల పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు

32 మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ళు



నవతెలంగాణ-హత్నూర

హైదరాబాద్ సైక్లింగ్ గ్రూప్ ఆర్గనైజేషన్ వారి సహాయ సహకారాలతో లింగాపూర్ నుంచి సిరిపురం జడ్పీహెచ్ఎస్ పాఠశా లలో 8, 9, 10, తరగతులు చదువుతున్న 32 మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేసినట్టు సర్పంచ్ చార్ల లక్ష్మీ మణయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. లింగాపూర్ నుండి సిరిపురం పాఠశాలకు సుమారు మూడు కిలోమీటర్లు నడుచు కుంటూ వెళ్లడం చూడలేక సిరిపురం ఉపాధ్యాయులు ఉమారాణి, తాను కలిసి హైదరాబాద్ సైకిలింగ్ గ్రూప్ సభ్యుడు సుభాష్ సహకారంతో సైకిల్లు పంపిణీ చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. అడగగానే విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేసిన హైదరాబాద్ సైక్లింగ్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంఎస్ చైర్మన్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ట కోసం విరాళం అందచేత

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం



కరీంనగర్ జిల్లాలోని కలికోట గ్రామంలో బొడ్రాయి సమేత భూలక్ష్మి, మహాలక్ష్మి యంత్ర ప్రతిష్ట (విగ్రహ ప్రతి ష్ట) మహెూత్సవం కోసం రూ.10000 ను బొల్లారం వాసులు విరా ళంగా అందచేశారు. బొల్లారం మున్సి పల్ పోచమ్మ బస్తిలోని సమ్మయ్య కలికోట గ్రామస్తునికి బొల్లారం వాసులు తూప ల రవీందర్ రెడ్డి, నరసింహ రెడ్డిలు విగ్రహ ప్రతిష్ట కోసం ఇద్దరు కలిసి రూ.పది వేల విరాళాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

అంతారంలో బడిబాట కార్యక్రమం ప్రారంభం



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని జెడ్పీహెచ్ఎస్ అంతారం పాఠశాలలో శనివారం సర్పంచ్ ఎడ్ల శంకర్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్య్ర కమం ప్రారంభమైంది. ఈ కార్యక్ర మంలో భాగంగా మొదటి తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులను కలవడం, వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించమని, చేర్పించడం ద్వారా కలిగే ప్రయోజనాలు ఉపాధ్యాయ బృందం వారికి వివరిచారు. ఈ కార్యక్రమంలో జెడ్ పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు సయ్యద్ సాబేర్ అలీ, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు బాల్ రాజు, ఉపాధ్యాయ బృందం, సిఆర్‌పి విఠల్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా రైతు దినోత్సవ సంబురాలు

నవతెలంగాణ-న్యాల్‌కల్



రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో శనివారం మండలంలోని రైతు వేదికల్లో రైతు దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. న్యాల్‌కల్, రేజింతల్, ముంగి, హద్నూర్, మావిఎడ్డి, హూసెల్లితో పాటు ఆయా రైతు వేదిక కస్టర్ల గ్రామాల నుంచి డప్పుచప్పుళ్ల మధ్య ట్రాక్టర్ల ఉరేగింపును నిర్వహించారు. ఆటాపాటలతో రైతులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు రైతుల వేదిక వద్దకు వచ్చి.. జాతీయ గీతాలాపన చేశారు. పలువురు అధికారులు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. దేశంలో రైతు లేనిదే రాజ్యం లేదన్నారు. దేశానికి రైతే అన్నదాత అన్నారు. 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబీమా, రైతుబంధు, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల జలకళ తెచ్చి.. రైతులకు సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారన్నారు. ఈ ఉత్సవాల్లో మండల జెడ్పీటీసీ స్వప్న కుమారి, ఎంపీపీ అంజమ్మ, ఎంపీపీ ఉపాధ్యక్షుడు గౌస్, మండల ఇంచార్జ్ తహసిల్దార్ మునిరొద్దీన్, స్పెషల్ ఆఫీసర్ రాఘవరావు, ఏఓ లావణ్య, ఏఈఓలు సన్నీత్ రెడ్డి, షరీఫ్, సాయిలు, సర్పంచులు కుతుభోదిన్, చంద్రప్ప, శివ శంకరయ్య స్వామి, అనిత, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి శుభాకాంక్షల వెల్లువ



నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ చింతా ప్రభాకర్ శనివారం తన క్యాంప్ కార్యాలయ ఆవరణలో కేక్‌కట్ చేసి మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా, నియోజకవర్గం తరుపున మంత్రికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న హరీశ్‌రావు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డి, గ్రంథాలయ చైర్మెన్ నరహరిరెడ్డి, డాక్టర్ శ్రీహరి విజయేందర్ రెడ్డి, బీఆర్ ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు, నర్సింలు, నాయకులు ప్రభు గౌడ్, దుర్గాప్రసాద్, విట్టల్, మోహన్ పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఎంపీ, మాజీ ప్రొటెమ్ చైర్మెన్



రామచంద్రాపురం : మంత్రి తన్నీరు హరీశ్‌రావు జన్మదినం సందర్భంగా శనివారం హైదరాబాదులోని మంత్రి నివాసంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, మాజీ ప్రోటెమ్ చైర్మెన్ భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు సింధు ఆదర్శ రెడ్డి, పుష్ప నగేష్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్‌రెడ్డి తదితరులు మంత్రిని కలిశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

రైతు దినోత్సవంలో కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు..



సంగారెడ్డి : మంత్రి హరీశ్‌రావు జన్మదినం సందర్భంగా రైతు దినోత్సవ కార్యక్రమంలో కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం, మాజీ సి డి సి చైర్మెన్ విజయేందర్ రెడ్డి, శ్రీనివాస్ పంతులు, డాక్టర్ వైద్యనాథ్, రైతుబంధు సమితి కోఆర్డినేటర్, రైతులు పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో ఘనంగా నిర్వహణ..



జహీరాబాద్ : మంత్రి హరీశ్‌రావు పుట్టినరోజు వేడుకలను జహీరాబాద్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ నాయకులు, శాసనసభ టిక్కెట్ ఆశావాహులు, ప్రజాప్రతినిధులు పోటీపడి ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. భారీ ఎత్తున కటౌట్‌లు ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ జిల్లా నాయకులు అనంత నవీన్ కుమార్, ఎర్రోళ్ల శ్రీనివాస్‌లు ఆకర్షణీయంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా సామాజిక కార్యకర్త ఢిల్లీ వసంత్ కూడా మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతూ కటౌట్లు ఏర్పాటు చేయడం చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన మొగుడంపల్లి, న్యాలకల్, కోహిర్, జహీరాబాద్ మండలాల ప్రజా ప్రతినిధులు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీల్లో ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు సముచిత స్థానం కల్పించడం పట్ల బీఆర్ఎస్ నాయకుల్లో చర్చ జరుగుతుంది. కాగా హైదరాబాద్‌లోని మంత్రి నివాసానికి వెళ్లి జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటు ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివ కుమార్, సీడీసీ చైర్మెన్ ఉమాకంత్ పాటిల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండప్ప, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, కేతకీ ఆలయ చైర్మెన్ నీల వెంకటేశం, నాయకులు సుభాష్‌రెడ్డి, నామ రవికిరణ్, డాక్టర్ చంద్రశేకర్, సాయి ప్రణీత్ రెడ్డి, ఢిల్లీ వసంత్, అనంత నవీన్ కుమార్, షేక్ ఫరీద్ తదితరులు ఉన్నారు.

మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన జెడ్పీటీసీ



న్యాల్‌కల్ : మంత్రి హరీశ్‌రావు పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లి న్యాల్కల్ జడ్పీటీసీ స్వప్నభాస్కర్ మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మంత్రి మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మాత్యులు తన్నీరు హరీశ్‌రావు పుట్టినరోజు వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ చింతా ప్రభాకర్ తన క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి.. మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆందోల్ జోగిపేట మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు (నాని) ఆధ్వర్యంలో 200 మందికి అన్నదానం చేశారు. అంతేకాకుండా పలువురు ప్రజాప్రతినిధులు నేరుగా మంత్రిని కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ యేడు జహీరాబాద్‌లో మంత్రి జన్మదిన వేడుకలను పోటాపోటీగా నిర్వహించారు. ఒకరిని మించి మరోకరు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.

మంత్రి జన్మదినం సందర్భంగా కౌన్సిలర్ అన్నదానం

నవతెలంగాణ-జోగిపేట



రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు జన్మదినం సందర్భంగా ఆందోల్ జోగిపేట మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు (నాని) ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని డీసీహెచ్ఎస్ సంగారెడ్డి ప్రారంభించారు. సుమారుగా 200 మందికి అన్నదాన కార్యక్రమాన్ని చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నాగరాజు మాట్లాడుతూ.. హరీశ్‌రావు జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఆయన అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఎంతో మందికి సహాయ సహకారాలు అందిస్తూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతున్నారన్నారు. ఆయన మరెన్నో జన్మదినోత్సవాలు జరుపుకొని, మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు తెలిపారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డిబి నాగ భూషణం ఆధ్వర్యంలో స్థానిక హనుమాన్ చౌరస్తాలో కేక్ కట్‌చేసి, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశం, గోపాల్ రావు, అనిల్, శంకర్, రావ ులు, ఖాజా పాషలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఆర్ఎంవో అనుష, అందోల్ నియోజకవర్గం ఆత్మగౌ రవ కమిటీ అధ్యక్షులు వీరభద్రంరావు, కమిటీ సభ్యులు సంతోష్, ప్రవీణ్, వాసవి క్లబ్ జోగిపేట అధ్యక్షులు రంగ కిషన్, మాజీ చేనేత అధ్యక్షులు సత్యం, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్, రవీంద్రగౌడ్, సత్యం, దశరథ్, ప్రభు, యూత్ సభ్యులు భీమ్రాజ్, పవన్, నాగార్జున, సురేష్, ఆస్పత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్

- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పండుగ వాతావరణంలో రైతు దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ-పటాన్‌చెరు, జిన్నారం

రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయ రంగంలో చేపడుతున్న విప్లవాత్మక సంస్కరణల మూలంగా నేడు తెలంగాణ రాష్ట్రం దేశానికి అన్నపూర్ణగా నిలుస్తోందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పటాన్‌రు మండల పరిధిలోని పెద్ద కంజర్ల, నంది గామ, లక్డారం గ్రామాల పరిధిలోని రైతు వేదికల వద్ద, అలాగే మండల కేంద్రమైన జిన్నారం, సొలక్పల్లి గ్రామాల పరిధిలోని రైతు వేదికల వద్ద నిర్వహించిన రైతు దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఆయా గ్రామాల రైతులు నిర్వహించిన ర్యాలీలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. ప్రధానంగా రైతుబంధు, రైతు బీమా పథకాలు అన్నదాతకు ఆత్మబంధువుగా నిలిచాయన్నారు. పంట పెట్టుబడి సమయ ంలో వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయించకుండా ఎకరాకు పదివేల రూపాయల పెట్టుబడి సహాయం రైతన్నకు పెద్ద ఊరట ఇచ్చిందన్నారు. గుంట భూమి ఉన్న రైతు మరణిస్తే పెద్దకర్మ అయ్యే లోపు రూ.5 లక్షల బీమా సొమ్ము అందించడం మూలంగా రైతు కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా ఉంటున్నదన్నారు. అంతేకాకుండా 24 గంటల ఉచిత కరెంటు, మద్దతు ధరతో ప్రభుత్వమే పంటలు కొనుగోలు చేసి అన్నదాతకు అండగా నిలుస్తున్నదన్నారు. రైతన్నకు పెద్ద కొడుకు వలె పరిపాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు యావత్తు రైతాంగం అండగా నిలవాలని పిలుపునిచ్చారు. పటాన్‌చెరులో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ సుప్రజా వెంకట్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, డిఆర్డిఏ పీడీ శ్రీనివాస రావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, తహసిల్దార్ పరమేశం, ఎంపీడీవో బన్సీలాల్, సీఐలు వేణుగోపాల్ రెడ్డి, వినాయక్ రెడ్డి, జిన్నారంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్ పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, డీఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, జిన్నారం మండల వ్యవసాయ అధికారి రవీంద్ర రవీంద్రనాథ్ రెడ్డి, జిన్నారం తాసిల్దార్ దశరథ్ సింగ్ రాథోడ్, ఎంపీడీవో రాములు, డీఈఓ నర్సింగ్‌రావు, ఏవోడి శ్రీనివాస్, జిన్నారం గ్రామపంచాయతీ సర్పంచ్ అంతరెడ్డి గారి లావణ్య శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

మునిపల్లిలో ఘనంగా రైతు దినోత్సవం



నవతెలంగాణ-మునిపల్లి

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన మునిపల్లి రైతు వేదికలో రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాక్టర్లలో రైతులు భారీగా తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వాల కాలంలో రైతులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కాని సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నవీత, ఏవో శివకుమార్, ఏఈఓ సంగీత, నాయకులు వార్సాసి సతీష్, నారాయణ, విఠల్, చంద్రయ్య రైతు సమన్వయ సమితి గ్రామాల కో ఆర్డినేటర్లు మాలిగామ నర్సింలు, వెంకటేశం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-పుల్కల్



రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని సంగారెడ్డి జెడ్పీ చైర్‌పర్సన్ మంజు శ్రీ జయపాల్‌రెడ్డి అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రెండోరోజైన శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుబంధు, రైతుబీమా పథకాలతో సీఎం కేసీఆర్ అన్నదాతలకు అండగా నిలుస్తున్నారన్నారు. ఎరువులు, పురుగుమందులను తక్కువ ధరలకు అందించడమే కాకుండా.. అన్ని రకాల పంటలకు కనీస మద్దతు ధర కల్పించి ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నదన్నారు. 24 గంటల పాటు ఉచిత కరెంటు అందించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ సంక్షేమ పథకాలతో రాబోయే మరోమారు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సభకు గ్రామాల నుండి రైతులు భారీ ఎత్తున తరలిరావడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు చైతన్య విజయ భాస్కర్ రెడ్డి, సీఈఓ ఎల్లయ్య, మండల వ్యవసాయ అధికారి చైతన్య, పుల్కల్ ఎంపీటీసీ శ్రీనివాస్ చారి, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షులు నరసింహారెడ్డి, ఆత్మ కమిటీ మండల అధ్యక్షులు యాదగిరిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

రైతు బాగుంటేనే.. దేశం బాగుంటుంది





నవతెలంగాణ-సదాశివపేట

రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది అని.. రైతు సంక్షేమానికి సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువస్తున్నారని హ్యాండ్లూమ్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మెన్ చింతా ప్రభాకర్, కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మద్దికుంట గ్రామంలో చేపట్టిన రైతు దినోత్సవంలో వారు పాల్గొన్నారు. ముందుగా అందరికీ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం కోసం 24 గంటల ఉచిత కరెంట్, రైతుబంధు, రైతుబీమా లాంటి పథకాలను తీసుకువచ్చారన్నారు. అనంతరం కలెక్టర్ శరత్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలతో మరియు వ్యవసాయ అధికారుల సూచనలతో రైతులు పంటలు పండించాలన్నారు. పంట మార్పిడి వ్యవస్థను అవలంబించాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, సర్పంచ్ సమీనా అంజుమ్, ఏవో అనిత, ఏబీఎన్ గీత, రేజింతల్ సర్పంచ్ రమేష్, కంబాలపల్లి సర్పంచ్ శ్రీహరి, సలావుద్దీన్, గ్రామ మాజీ సర్పంచ్, పార్టీ ప్రధాన కార్యదర్శి అరిఫొద్దీన్, ఏఈఓ శ్రీధర్, ప్రేమయ్య ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు

అలాగే ఆరూర్ రైతు వేదికవద్ద జిల్లా గ్రంథాలయ చైర్మెన్ నరహరి రెడ్డి, సర్పంచ్ మధు, ఎంపీటీసీ అల్లం లలిత, ఉప సర్పంచ్ ప్రసాద్ గౌడ్, సర్పంచ్లు హనుమంత్ రెడ్డి, సంగమేశ్వర్ సిద్దన్న, నగేష్, పెద్దాపూర్ రైతు వేదిక వద్ద సీడీసీ చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డి, ఎంపిటిసి సునిత సుధాకర్, సర్పంచ్లు దశరథ్, లక్ష్మారెడ్డితో పాటు పలు రైతు వేధికల వద్ద అధికారులు, ప్రజాప్రతినిదులు పాల్గొని రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

రైతును రాజు చేయాలనేదే సీఎం కేసీఆర్ ఆకాంక్ష



నవతెలంగాణ-జోగిపేట

రైతును రాజుగా చేయాలన్నదే సీఎం కేసీఆర్ ఆకాంక్ష అని ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం ఆందోల్ మండల పరిధిలోని ఆక్సానుపల్లి రైతు వేదిక వద్ద నిర్వహించిన వ్యవసాయ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల రూపురేఖలు మారిపోయాయన్నారు. రైతుబంధు, రైతు బీమా, ఉచిత కరెంటు, ఎరువులు విత్తనాలు సకాలంలో అందిస్తూ రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ద్విజ్విజయంగా ముందుకు వెళ్తున్నదన్నారు. పంటల సాగులను సులభతరం చేసేందుకు ఐదువేల ఎకరాలకు ఒక క్లస్టర్ చేసి క్లస్టర్ పరిధిలో వ్యవసాయ అధికారులను నియమించి.. వ్యవసాయ మెలకువలను రైతులకు అందించేం దుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. మండల పరిధిలోని దాకూర్, సంగుపేట, చింతకుంట గ్రామ రైతు వేదికల్లో రైతు దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమాలలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు జయపాల్‌రెడ్డి, రాష్ట్ర మార్క్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, అందోల్ ఎంపీపీ జోగు బాలయ్య, వైస్ ఎంపీపీ పట్లోళ్ల మహేశ్వర్ రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు లింగాగౌడ్, జగన్మోహన్ రెడ్డి, జెడ్పిటిసి రమేష్, ఎంపీడీవో సత్యనారాయణ, తహసిల్దార్ వెంకటేశం, వ్యవసాయ అధికారులు అరుణ, విజయరత్న, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి కేఎస్‌జి సాయం

నవతెలంగాణ-జిన్నారం




మండలంలోని జంగంపేట గ్రామానికి చెందిన బోయిని గణేష్ అనారోగ్య సమస్యలతో కొంతకాలంగా ఇబ్బంది పడుతున్నాడు. అతనిది పేద కుటుంబం కావడంతో.. పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ రూ.5000 ఆర్థిక సాయాన్ని శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో జంగంపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్, జంగారెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా రైతు దినోత్సవ సంబురాలు

నవతెలంగాణ-వట్‌పల్లి



దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతుక్లస్టర్ గ్రామాల్లో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి అధ్యక్షతన శనివారం రైతు సంబురాలను ఘనంగా నిర్వహించారు. కొబ్బరి మట్టలు, మెరుపు కాగితాలతో ఎడ్ల బండ్లను అందంగా అలంకరించి క్లస్టర్ పరిధిలోని గ్రామాల్లో నుంచి ఊరేగింపుతో డప్పుచప్పుళ్ల మధ్య గ్రామ కేంద్రం వరకు ఉరేగింపు చేశారు. అనంతరం క్లస్టర్ కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రత్యేక అధికారులు దశాబ్ది ఉత్సవాల గురించి రైతులకు వివరించారు. అదేవిధంగా వట్‌పల్లిలో ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ దశాబ్ది ఉత్సవాలను ప్రారంభించి.. దేనూనూర్ క్లస్టర్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ అధికారం చేపట్టిన ఈ పదేండ్ల కాలంలో రాష్ట్రం అద్భుత ప్రగతిని సాధించిందన్నారు. రైతుల సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తున్నామన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారన్నారు. అందులో భాగంగా చేపట్టిన రైతుబంధు, రైతుబీమా, ఉచిత కరెంటు లాంటి పథకాలు నేడు ఇతర రాష్ట్రాల్లోనూ కాపీ కొడుతున్నారన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతుల సమన్వయంతో రైతు సంబరాలను జరుపుకోవడం తృప్తిగా ఉనదన్నారు. ఈ కార్యక్రమాలలో జెడ్పీటీసీ పత్రి అపర్ణ, ఎంపీపీ పత్రి కృష్ణవేణి, మండల ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షుడు నర్సింలు, ఏఈవోలు, కార్యదర్శులు, ఎంపీటీసీలు, సర్పంచులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



సర్కారీ చదువు బలోపేతం చేయాలి

అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్



నవ తెలంగాణ-వెల్దుర్తి : విద్యావ్యవస్థ బలోపేతం లక్ష్యంగా ఇందులో భాగంగా మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా సర్కారు బడులను కార్పొరేట్ దీటుగా తీర్చిదిద్దేలాగా పనులు చేపట్టాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్ అన్నారు శనివారం మండల కేంద్రంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయుడు ఇతర ఉపాధ్యాయులతో కలిసి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్వహించిన దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొనడానికి వచ్చిన అదనపు కలెక్టర్ ప్రతిమ సింగకు బడిబాట కరపత్రమును అందజేశారు ఈ సందర్భంగా వారినుద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా నమోదయ్యేటట్లు ప్రచారం చేయాలని సూచించారు . బడి ఈడు పిల్లలను గుర్తించి బడికి రాని విద్యార్థులను గుర్తించి బడికి వచ్చే విధంగా కృషి చేయాలన్నారు కరపత్రాల ద్వారా ఇంటింటికి ప్రచారం చేసి ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రచారం చేయాలన్నారు. పాఠశాల విద్యార్థులు జిపి ఏ 10 సాధించిన 9 మంది విద్యార్థులను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య బాలరాజు సునీత బ్రహ్మ లత భవాని పాల్గొన్నారు

మంత్రి హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నవ తెలంగాణ-సంగారెడ్డి : హైదరాబాద్‌లోని నూతన సచివాలయంలో హరీష్ రావును టిఎస్. హెచ్.డి.సి చైర్మన్ చింత ప్రభాకర్ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చింతా ప్రభాకర్ వెంట సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి ,నక్క నాగరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సచివాలయంలో డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, కొండాపూర్ ఎంపీపీ మనోజ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి , ఇంద్రకరణ్ మాజీ



సర్పంచ్ బిక్షపతి , ప్రేమానందం బిఆర్ఎస్ నాయకులు పట్నం రవితేజ బిఆర్ఎస్ నాయకులు మంత్రి హరీశ్‌రావును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు













నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని అలాంటి ముఖ్యమంత్రికి ప్రతి ఒక్కరూ తోడ్పాటును అందించాలని జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా చేపట్టిన దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం మనోహరాబాద్, కూచారం గ్రామాలలోని రైతు వేదికలు, గ్రామాల నుంచి తరలివచ్చిన రైతులు ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లను సుందరంగా అలంకరించి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక శుభం గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన రైతు దినోత్సవ సమావేశంలో రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర మాజీ ఫుడ్స్ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఏ ఒక్క రైతుకూడా అప్పుల పాలు కాకూడదని, రైతు సంక్షేమంగా ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక రైతు సంక్షేమ పథకాలను తీసుకువచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్ణారెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణమూర్తి, తహశీల్దార్ భిక్షపతి, డిప్యూటీ తహశీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో యాదగిరిరెడ్డి, ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్, వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, ఎంపీటీసి లతా వెంకటగౌడ్, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్‌ముదిరాజ్, మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ యంజాల సుధాకర్‌రెడ్డి, ఎంపీవో లక్ష్మి నర్సింలు, సర్పంచ్ జక్కిడి నరెందర్‌రెడ్డి, పంజా భిక్షపతి. ఆంజనేయులు, నాగిరెడ్డి, ఏపీఎం పెంటాగౌడ్, ఏపీఎం ఆదినారాయణ, ఆత్మా కమిటీ డైరెక్టర్ బండారు భిక్షపతి, మన్నె దర్మెందర్, శ్రీహరిగౌడ్‌లతో పాటు అధిక సంఖ్యలో నాయకులు మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, రైతులకు అందుబాటులో ఎరువులు విత్తనాలు సరఫరా చేస్తున్నారని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని బూరుపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొన్నారు. ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులను దృష్టిలో ఉంచుకొని రైతు బీమా, రైతు బంధు లాంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సాయిరాం, తహసీల్దార్ నవీన్ కుమార్, ఎంపీడీవో శ్రీరామ్, స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి సర్పంచులు భాగ్యలక్ష్మి శ్రీనివాస్, యామిరెడ్డి, కిషన్ నాయక్, సరిత సాయ గౌడ్, సంధ్యారాణి సాయిలు ఎంపిటిసి అర్చన శ్రీనివాస్, జ్యోతి సిద్ధారెడ్డి, స్వప్న దుర్గారావు, సొసైటీ డైరెక్టర్ సాప సాయిలు, బీఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాతోల్‌లో.. ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి

తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత తెలంగాణ వ్యవసాయ రంగం సాధించిన పురోగతిని ప్రజల ముందు ఉంచాలని లక్ష్యంగా ఈ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో ప్రభుత్వం రైతు దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని బ్యాతోల్ గ్రామంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతులకు అందించిన విప్లవాత్మక సంక్షేమ పథకాలైన రైతు బీమా, రైతు బంధుల గురించి, 24 గంటల ఉచిత కరెంటు, పెరిగిన వ్యవసాయ ఎగుమతుల గురించి రైతులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుజాత శ్రీనివాస్ రెడ్డి,స్థానిక సర్పంచ్ శ్రీనివాస్,అగ్రికల్చర్ ఏడి విజయనిర్మల,సర్పంచులు మహిపాల్ రెడ్డి, బి ఆర్ ఎస్ మండల నాయకులు బోయిని రాజు శ్రీను నాయక్,పూల్సింగ్ నాయక్,రాజు, గోపాల్ రావు, కృష్ణారెడ్డి జనార్ధన్ రెడ్డి,శంకర్ నాయక్,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రుక్మారెడ్డి,ఉప సర్పంచ్ ఏసు రెడ్డి తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంతో పాటు నస్కల్, కల్వకుంట, గ్రామాలలో శనివారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నిజాంపేట నస్కల్ గ్రామాలలోని రైతు వేదిక వద్దకు ఎడ్లబండ్లతో నాయకులు రైతులు డప్పు చప్పుల మధ్య ర్యాలీగా బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 9 సంవత్సరాలు పూర్తి చేసుకుని పదో సంవత్సరంలోకి అడుగిడుతున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి సాయి బాబా, మండల ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, తహసిల్దార్ ప్రభాకర్, ఆర్ ఐ గంగాధర్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు పంగా కవిత,అనూష, బాల్ నరసవ్వనరసింహారెడ్డి, లక్ష్మీ నరసవ్వ ,అరుణ్ కుమార్, ఎంపీటీసీలు బాల్రెడ్డి,లహరి రెడ్డి,సురేష్, మండల అధ్యక్షులు పరిపాటి సుధాకర్ రెడ్డి, సొసైటీ చైర్మన్లు కొండల్ రెడ్డి, బాపురెడ్డి, వైస్ చైర్మన్ సులోచన వెంకట స్వామి గౌడ్, రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షులు బీజ్జా సంపత్, చంద్రయ్య, విజయ్, ఏపీఎం వెంకటస్వామి, కార్యదర్శులువెంకట నరసింహారెడ్డి, నర్సింలు,ఆరీఫ్ హుస్సేన్,భాగ్యలక్ష్మి,మాధవి, బిఆర్ఎస్ నాయకులురైతులు నందగోకుల్ బాల్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-టేక్మాల్

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆందోల్ ఎమ్మెల్యే శాంతి క్రాంతి కిరణ్ అన్నారు. శనివారం రైతు దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని రైతు వేదిక వద్ద ఆయన రైతులనుద్దేశించి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు బంధువు అని రైతు పక్షపాతి అన్నారు. మండల పరిధిలోని కాదులూరు గ్రామంలో దశాబ్ది వేడుకల్లో భాగంగా రైతు దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు రైతు బీమా రైతు బంధు రుణమాఫీ అనేక పథకాలను తీసుకువచ్చిన సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని తెలిపారు.

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం పెద్ద శంకరం పేటలో నిర్వహించిన రైతు దినోత్సవ ర్యాలీలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పాల్గొన్నారు. రైతులు తమ ఎద్దుల బండ్లను అందంగా అలంకరించి పెద్ద శంకరంపేటలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఎక్కడ విధంగా తెలంగాణలో రైతులకు సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రవి ప్రసాద్ పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్ పేట సర్పంచ్ అలుగుల సత్యనారాయణ వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్ ఎంపీటీసీలు వీణ సుభాష్ గౌడ్ దత్తు దామోదర్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కుంట్ల రాములు మాజీ ఎంపీపీ బాసడ రాజు నాయకులు వేణుగోపాల్ గౌడ్ పున్నయ్య నారాయణ ఆర్యన్ సంతోష్ కుమార్ సుర్య ప్రకాష్, ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా ఎపిఎం గోపాల్ ఏఈఓ స్వాతి అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-నర్సాపూర్

రైతు ఉన్నతికి బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్ద పీట వేస్తుందని. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంలో భాగంగా, రెండవ రోజు దశాబ్ద ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఆవంచ, ఇబ్రహీంబాద్, లింగాపూర్, రెడ్డిపల్లి గ్రామాలలో ఉన్న రైతు వేదికరులతోపాటు, నర్సాపూర్ పట్టణంలోని రైతు వేదికను, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం నర్సాపూర్ పట్టణంలోని చిల్డ్రన్ పార్కులో ,ఏర్పాటు చేసిన సభలో రైతుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ. బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలోసీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పి డి శ్రీనివాస్, జడ్పీటీసీ బబ్యా నాయక్, పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, మండల పరిషత్ వైస్ ఎంపీపీ వెంకట నర్సింగ్ రావు , మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భోగచంద్రశేఖర్, ఏడిఏ సురేఖ, ఏవో అనిల్ కుమార్, నాయకులు తంబళ్ల బిక్షపతి, కుమ్మరి నాగేష్, ఆంజనేయులు గౌడ్, సర్పంచులు గడ్డమీది పోచమ్మ లక్ష్మయ్య, జనుముల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉమ్మడి మాసాయిపేట వెల్దుర్తి మండలాల్లో ఉన్న అన్ని గ్రామపంచాయతీలో రైతు వేదికల్లో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ రైతు సభలు ఆయాగ్రామాల సర్పంచ్‌ల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ అనంత రెడ్డి ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, జెడ్పిటిసి రమేష్ గౌడ్ వివిధ మండల స్థాయి అధికారులతో సభ నిర్వహించారు. ఈ సభకు రైతులు ఎడ్ల బండ్లు ట్రాక్టర్లు అలంకరించి రైతు వేదికల వరకు భాజభజంత్రాల మధ్య ఎదురేగి ఏర్పాటు చేసిన సభ వరకు ఆహ్వానించారు. అనంతరం రైతు వేదికలను ప్రారంభించారు. అక్కడే ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునితా లక్ష్మా రెడ్డిలు మాట్లాడారు. 9 ఏళ్ల పరిపాలనలో తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి చెందిందని సబ్బడ వర్గాలకు చేయూతనిచ్చి ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మోహన్ రెడ్డి నర్సాపూర్ కోఆప్షన్ మెంబర్ మన్సూర్ ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ పిఎసిఎస్ చైర్మన్ అనంతరెడ్డి, తహసీల్దార్, నాగవర్ధన్ రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ రైతులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నవతెలంగాణ- కొల్చారం

రైతుల శ్రేయస్సు కోసమే రైతు వేదికలను ప్రారంభిస్తున్నామని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర అవతరణ శాబ్ది ఉత్సవాల్లో భాగంగా కొల్చారం మండల వ్యాప్తంగా ఐదు రైతు వేదికల్లో నిర్వహించిన రైతు దినోత్సవ సదస్సుల్లో పాల్గొని మాట్లాడారు. రైతు సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం రైతు వేదికలు నిర్మించడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా సదస్సుకు హాజరైన రైతులు ధాన్యం కొనుగోళ్లలో అధిక తూకం, రైస్ మిల్లుల దోపిడీ, సకాలంలో రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు జమ కాకపోవడంపై తమ ఆవేదనను ఎమ్మెల్యేకు వెల్లబోసుకున్నారు. రైతులకు నచ్చజెప్పేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు నానా తంటాలు పడవలసిన పరిస్థితులు నెలకొన్నాయి. అదేవిధంగా ఐదు క్లస్టర్ల పరిధిలోని రంగంపేట, పోతంశెట్టిపల్లి, కొల్చారం, పైతర, ఎనగండ్ల గ్రామాల్లోని రైతు వేదికల వద్ద రైతు దినోత్సవ సదస్సులను నిర్వహించారు. ఎనగండ్లలో ఎంపీపీ మంజుల, పైతర లో జడ్పీటీసీ మేఘమాల జ్యోతి ప్రజ్వలన వెలిగించి సదస్సులను ప్రారంభించారు. పై రెండు గ్రామల్లో నూతనంగా నిర్మించిన రైతు వేదికలను ఎమ్మెల్యే మదన్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సదస్సులను దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం రైతు పక్షపాతియని, రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి అహర్నిశలు కష్టపడుతూ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. దేశంలోనే ఈ పథకాలకు ప్రత్యేక గుర్తింపు ఉందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ప్రభుత్వం పనిచేస్తుందన్న దీమాను రైతులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్లారెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ రమేష్ కుమార్, మండల రైతు సమన్వయ కమిటీ మండల కన్వీనర్ భూపాల్ రెడ్డి, మెదక్ మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ సావిత్రి రెడ్డి,ఎంపీడీఓ గణేష్ రెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖర్ రావు, ఆత్మ మాజీ చైర్మన్ మల్లారెడ్డి, బీఆర్ఎస్ యువనాయకుడు రవితేజ రెడ్డి, ఆత్మకమిటి డైరెక్టర్ ఆంజనేయులు, మండలంలోని గ్రామాల సర్పంచులు, ప్రాదేశిక సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

రైతు దినోత్సవానికి భారీగా తరలివచ్చిన రైతులు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 21 రోజుల పాటు చేపట్టిన దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన రైతు దినోత్సవ కార్యక్రమానికి మండలం నుంచి పెద్ద ఎత్తున రైతులు తరలివచ్చారు. రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో కోనాయిపల్లి (పీటి) నుంచి మహిళలు, రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రైతు దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు రాష్ట్ర ముఖ్యమంత్రి చేపడుతున్న రైతు సంక్షేమ పథకాలపై ఆనందం వ్యక్తం చేస్తూ సభలో రైతులు పథకాలను వివరించారు. ఇలాంటి ఫదకాలను ఏ రాష్ట్రంలో చేపట్టడంలేదని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అభినందనలు తెలిపారు. తరలివచ్చిన వారిలో గ్రామ ఉపసర్పంచ్ మన్నె దర్మెందర్‌తో పాటు గ్రామ ప్రజలు ఉన్నారు.

రైతు దినోత్సవంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ కార్యదర్శి



నవతెలంగాణ-చేగుంట

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని చేగుంట మండలం చందాయి పేట గ్రామంలో రైతు వేదికలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్, చేగుంట మార్కెట్ కమిటీ కార్యదర్శి మధురిక, ఏపిఎం లక్ష్మీనరసమ్మ, పర్యవేక్షకులు ఈశ్వర్ కుమార్, వ్యవసాయ అధికారులు, ఏఎన్ఎం అనురాధ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పేటలో బడిబాట ర్యాలీ



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

బడిబాట కార్యక్రమంలో భాగంగా పెద్ద శంకరంపేటలోని పూసల గల్లి అంగన్వాడి ఉపాధ్యాయురాలు సరళ ఆధ్వర్యంలో శనివారం బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ మూడు సంవత్సరాలు కలిగిన చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు పంపాలని ఐదు సంవత్సరాల నుంచి ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కమల. ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాన్ని సందర్శించిన నీటిపారుదల శాఖ అధికారి



నవతెలంగాణ-టేక్మాల్

కాద్లూర్ గ్రామంలో మిషన్ భగీరథ నీళ్ల ఇంటింటికి సక్రమంగా సరఫరా కావడం లేదని సర్పంచ్ పోసే యాదయ్య ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ట్యాంక్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీఇచ్చారు. అనంతరం జిల్లా నీటిపారుదల అధికారి కమలాకర్ గ్రామాన్ని సందర్శించారు. మిషన్ భగీరథ నల్లాలకు మోటర్లు బిగించడం వలన నీటి సరఫరా సక్రమంగా రావడం లేదని ఆయన దృష్టికి రావడంతో పంచాయతీ సెక్రటరీని సర్పంచ్‌ను మోటర్లు బిగించకూడదని సూచించారు. సర్పంచ్ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ట్యాంకు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ ఉన్నారు.

ఎంసిహెచ్ హాస్పిటల్‌లో మంత్రి జన్మదిన వేడుకలు



నవ తెలంగాణ-మెదక్ టౌన్ : బీఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో మెదక్ గవర్నమెంట్ హాస్పిటల్లో కేక్ కట్ చేసి ఎంసిహెచ్‌లో ఉన్న గర్భిణీలకు ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధి ప్రదాత, తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు హరీష్ రావు నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నానన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఇదే విధంగా తెలంగాణ ప్రజలకు సేవ చేయాలని మెదక్ నియోజకవర్గ ప్రజల తరఫున కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున గౌడ్, బట్టి జగపతి, నాయకులు రాగి అశోక్, డాక్టర్ చంద్రశేఖర్, ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన మైనంపల్లి రోహిత్



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల కేంద్రంలోని పెద్దమ్మ దేవాలయంలో శనివారం మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక పూజలు చేశారు. కురుమ వాడలో బోరు మోటారుకు శంకుస్థాపన చేశారు. గ్రామంలో పలువురు బాధిత కుటుంబాలను, మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం నస్కల్ గ్రామంలో పరువురికి జాండీస్ రావడంతో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. వెంకటాపూర్ గ్రామంలో బోరుబావికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మైనంపల్లి రోహిత్ రావు ముఖ్య అనుచరులు పంజా శ్రీనివాస్ , జాల శ్రీకాంత్, ఒజ్జ రాజు , కల్వకుంట పీఏసీఎస్ వైస్ చైర్మెన్ కాస రాజేశం, భాస్కర్‌గౌడ్ వివిధ గ్రామాల యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఇబ్బందులు పడుతుంటే దశాబ్ది సంబరాలు అవసరమా

టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఆవుల రాజిరెడ్డి, ఆంజనేయులు గౌడ్



నవ తెలంగాణ-నర్సాపూర్ : రైతులు ధాన్యాన్ని అమ్ముకోలేక అనేక ఇబ్బందులు పడుతుంటే. ప్రభుత్వం మాత్రం తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది సంబరాలు నిర్వహించడం అవసరమా అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్ లు మండిపడ్డారు. శనివారం వారు నర్సాపూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒకవైపు రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం అమ్ముకోవడం కోసం రోడ్డున పడి అల్లాడుతుంటే, మరోవైపు ప్రభుత్వం అవతరణ దశాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటు అన్నారు. రైతుల ఇబ్బందులు సీఎం కేసీఆర్ కు స్థానిక ఎమ్మెల్యే మదన్ రెడ్డికి పట్టదని విమర్శించారు. గత నెలరోజులుగా రైతుల ధాన్యం కల్లాల వద్ద ఉండగా లారీలు రాకపోవడంతో రైతులు పడిగాపులా కాస్తూ అష్ట కష్టాలు పడుతున్నారన్నారు. రైతు ప్రభుత్వం అంటే ఇదేనా అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రైతుల సంక్షేమం కోసం పాటు పడుతుందని.రైతుల ఇబ్బందులను తొలగించడానికి కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, అప్పుడు రైతు సంక్షేమానికి పెద్ద పీట వేసి.రైతుల పక్షాన నిలుస్తుంన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, నాయకులు అశోక్, భరత్ గౌడ్, కాగజ్ మద్దూర్ సర్పంచ్ శివకుమార్, శ్రీశైలం యాదవ్, ఎద్దు మల్లేష్ యాదవ్, రాధాకృష్ణ గౌడ్ తదితరులు ఉన్నారు.

మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మహిళా కమిషన్ చైర్ పర్సన్



నవ తెలంగాణ నర్సాపూర్ : రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు జన్మదినం సందర్భంగా. శనివారం హైదరాబాదులోని నూతన సచివాలయ క్యాంప్ కార్యాలయంలో మంత్రి హరీష్ రావుకు, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, మూసాపేట సర్పంచ్ లావణ్య రవి, సంతోష్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

హరీష్ రావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన జెడ్పీటీసీ



నవ తెలంగాణ నర్సాపూర్ : రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు జన్మదిన సందర్భంగా శనివారం సాయంత్రం. శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా హైదరాబాదులోని సచివాలయానికి వెళ్లి. మంత్రి హరీష్ రావుకు జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా పుష్ప గుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

కార్మిక హక్కులను కాలరాయాలని చూస్తే సహించేది లేదు

టీఆర్ఎస్కేవి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వి.వరప్రసాద్ రెడ్డి హార్టెక్స్ కార్మికుల దీక్ష శిబిరానికి లక్ష రూపాయలు విరాళం



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

కార్మికుల హక్కులు కాలరాయాలని చూస్తే సహించేది లేదని టీఆర్ఎస్‌కేవీ రాష్ట్ర నాయకుడు వరప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం ఐడిఎ బొల్లారంలోని హార్టెక్స్ రబ్బరు పరిశ్రమ గేటు ఎదుట 14రోజులుగా ఆందోళన చేస్తున్న కార్మికులకు ఆయన మద్దతు తెలిపారు. అంతకుముందు పరిశ్రమ గేటు నుంచి హార్టెక్స్ రబ్బరు గోడౌన్ వరకు పాదయాత్ర చేసిన వరప్రసాద్ రెడ్డి కార్మికులకు దీక్షా శిబిరం ఖర్చులకు గానూ రూ.1,00,000 ఆర్థిక సాయం అందించారు. పరిశ్రమ యాజమాన్యం మొండి వైఖరి వీడి కార్మికులకు ఇవ్వాల్సిన కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ఆరేండ్లుగా కార్మికులకు అగ్రిమెంట్ చేయలేదని, గత రెండేళ్లుగా ఏఒక్క కార్మికుడికి వేతనాలు పెంచలేదన్నారు. కార్మికులకు చెల్లించాల్సిన ఈఎస్ఐ, పిఎఫ్ బాకాయిలు మూడు కోట్లు తక్షణమే చెల్లించాలని వరప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లారంలో మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానికులు, పరిశ్రమ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

బ్రిజ్ భూషణ్, నరేంద్ర మోడీ దిష్టిబొమ్మలు దహనం



నవతెలంగాణ-సంగారెడ్డి

రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ దిష్టిబొమ్మను, ఈ ఘటనపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నరేంద్ర మోడీ దిష్టిబొమ్మలను డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం కొత్త బస్టాండ్ వద్ద దహనం చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఖాజా అర్షదొద్దిన్ మాట్లాడుతూ.. లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ని తక్షణమే అరెస్టు చేసి లోకసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ నుంచి బహిష్కరించాలని కోరారు. ఈ ఘటనపై నరేంద్ర మోడీ నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. భేటీ బచావో, బేటి పడావో అంటూ చేస్తున్న శుష్క వాగ్దానాలు, బూటకపు నినాధాలకు మోడీ ప్రభుత్వం పరిమితం అవుతుందని ఆరోపించారు. లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా న్యాయ పోరాటం చేస్తున్న మహిళ రెజ్లర్లకు డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. మహిళా రెజ్లర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు, కే. జగన్, ఎం.బాలరాజ్, బుచ్చయ్య యాదవ్, సంగారెడ్డి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఇంతియాజ్ నవీన్, డివైఎఫ్ఐ నాయకులు సాయిలు, రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE I ST ADDL. JUNIOR CIVIL JUDGE SANGAREDDY DISTRICT. AT SANGAREDDY.

O.S. NO. 566 of 2023.

Between: -
D. Jhon and others ...Plaintiffs
AND
Pilli Prabhakar and
To Whom so ever it may concern. ...Defendants

To
To Whom so ever it may concern.

NOTICE

Please take notice that the Petitioners herein has filed the above Suit against the Defendants to declare the plaintiffs are the legal heirs of Late. Hemalatha Jai Raj, who died on 14-12-2007 and also declare the plaintiffs are the absolute owners and possessors of the Plot bearing No. 981, admeasuring 300 sq. yards or 251.1 sq. meters in Survey No. 106, 107, 108, 109, 110, 111, 112, 113, 114, 115, 116, 117, 118, 119, 121, 123, 124, 125, 127, 128 and 133, situated at Indresham Village, Patancheru Mandal, Sangareddy District, Telangana. If anybody is having objections or any claims in the said matter, they should appear before this appear before this Hon'ble Court on 19-06-2023 through person or by pleader at 10.30 A.M., failing which the matter will be decided according to the Law.

(By order of the Honorable Court)
KASIREDDY SRINIVASULU
Advocate
H. No. 24-39, Opp. Petrol Bunk, Ashok Nagar, R.C. Puram, Hyderabad - 32
9440085474

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE SANGAREDDY DISTRICT. AT SANGAREDDY.

O.S. NO. 549 of 2023.

Between: -
Jakka Laxmi and others ...Plaintiffs
AND
P.V.V. S.V Prasad and
To Whom so ever it may concern. Defendants

To
To Whom so ever it may concern.

NOTICE

Please take notice that the Petitioners herein has filed the above Suit against the Defendants to declare the plaintiffs are the legal heirs of Late. Jakka Veerabhadra Rao, who died on 04-11-2015 and also declare the plaintiffs are the absolute owners and possessors of the H.No. 5043 on plot bearing No. 48 admeasuring 200 sq. yards or 167.2 sq. Mtrs plinth area 600 sq. feet with RCC in Survey No. 137p, 138p, 139p, 151p, 152p, 154p and 900p, situated at Manmole Village, Ramachandrapuram Mandal, Sangareddy District, Telangana. If anybody is having objections or any claims in the said matter, they should appear before this appear before this Hon'ble Court on 19-06-2023 through person or by pleader at 10.30 A.M., failing which the matter will be decided according to the Law.

(By order of the Honorable Court)
KASIREDDY SRINIVASULU
Advocate
H. No. 24-39, Opp. Petrol Bunk, Ashok Nagar, R.C. Puram, Hyderabad - 32
9440085474









రూ.లక్ష రుణమాఫీ ఎందుకు చేయడం లేదు?

- బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి లింగాల శ్రీనివాస్ ఆరోపణ



నవతెలంగాణ-బెజ్జంకి

రైతు సంక్షేమ ప్రభుత్వమని చెబుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం తామిచ్చిన రూ.లక్ష రుణమాఫీ హామీని గత నాలుగేళ్లగా ఎందుకు అమలు చేయడంలేదని బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి లింగాల శ్రీనివాస్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రైతు దినోత్సవ వేడుకలను బీఆర్ఎస్ ప్రభుత్వం అట్టహాసంగా నిర్వహించడం రైతులపై కపట ప్రేమను చూపడమేనని అన్నారు. రైతుబంధు పథకంతో చిన్న, సన్నకారు, కౌలు రైతులకు ఒరిగిందేమి లేదన్నారు. భూస్వాములను మరింత కుబేరులుగా చేయడానికే బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఇప్పటికైనా రూ.లక్ష రుణమాఫీ హామీని అమలు చేసి ఉచితంగా ఎరువులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

ఉచిత వైద్య శిబిరం విజయవంతం



నవతెలంగాణ-సిద్దిపేట

18 వ వార్డులో మంత్రి హరీశ్ రావు జన్మదిన సందర్భంగా అద్వైత హాస్పిటల్ వారిచే నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైందని వార్డు కౌన్సిలర్ అడ్డగట్ల కావేరి అంజి, సీనియర్ నాయకులు అడ్డగట్ల శేఖర్ లు తెలిపారు. 18 వ వార్డులోని పాత గ్రామపంచాయతీ వార్డ్ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 204 మంది ఉచితంగా వైద్య సేవలు చేయించుకోనీ, మందులు తీసుకోవడం జరిగిందనీ తెలిపారు. అదేవిధంగా మంత్రి జన్మదినం సందర్భంగా అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లగి శెట్టి నరసింహులు, వార్డు అధ్యక్షులు, డాక్టర్లు, మహిళలు పాల్గొన్నారు.

దశాబ్ది కాలంలో శతాబ్ది ప్రగతి

- జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

















నవతెలంగాణ-మర్కుక్

దశాబ్ది కాలంలో రాష్ట్రం శతాబ్ది ప్రగతి సాధించిందని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. శనివారం మర్కుక్ మండలం ఎర్రవల్లి, మర్కుక్, రైతు వేదికలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు, తెలంగాణ రైతు దినోత్సవం కార్యక్రమానికి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతు వేదిక ఆవరణలో రైతు దినోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్న ఏర్పాట్లను పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతు దినోత్సవం కార్యక్రమం సందర్భంగా ముందుగా మర్కుక్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి శ్యాం ప్రసాద్, జిల్లా ఉద్యానవన అధికారి సునీతలు తెలంగాణ సాధించిన తొమ్మిది సంవత్సరాల కాలంలో వ్యవసాయం, ఉద్యానవన రంగాలలో సాధించిన ప్రగతిని వివరించారు. జిల్లా కలెక్టర్ రైతులకు స్వయంగా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పిటిసి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి, మర్కుక్ సర్పంచ్ భాస్కర్, బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసిలు, డిఆర్డిఏ అడిషనల్ పిడి కౌసల్య, మండల ప్రజా ప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు, రైతుల తదితరులున్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టితో రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన పలు అభివృద్ధి పనులు భావితరాలకు సత్ఫలితాలిస్తాయని, ప్రజా సంక్షేమ ప్రభుత్వంగా కేసీఆర్ ప్రభుత్వం ప్రజల మన్నలను పొందుతోందని వైస్ ఎంపీపీ చెలుకల సభిత అన్నారు. శనివారం మండలంలోని బెజ్జంకి, పెరుకబండ, గాగీల్లపూర్, దాచారం, కల్లేపల్లి, బేగంపేట గ్రామాల్లోని రైతు వేదికల్లో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఎంపీపీ నిర్మల, జెడ్పీటీసీ కనగండ్ల కవిత,వైస్ ఎంపీపీ చెలుకల సభిత,ఇంచార్జీ ఎంపీడీఓ అంజయ్య అద్వర్యంలో రైతు, వేదికల్లో రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దాచారం గ్రామంలో మహిళలు బతుకమ్మ,బోనాలు,ఎ ండ్ల బండ్లతో గ్రామ పంచాయతీ నుండి రైతు వేదిక వరకు ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీర్ హరీశ్ రావు జన్మదినం సందర్భంగా కేక్ కట్ సంబురాలు జరుపుకున్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్: ఇటిక్యాల రెవెన్యూ పరిధిలో గత 60 సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా పరిష్కరించారని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. మండలం పరిదిలోని ఇటిక్యాల గ్రామంలో తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన దశాబ్ది ఉత్సవాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఇటిక్యాల గ్రామంలో సర్పంచ్ చంద్రశేఖర్ రైతు వేదిక వద్ద చేసిన ఏర్పాట్లను జడ్పీ చైర్మన్ రోజా రాధాకృష్ణ శర్మ మరియు ఎఫ్ డి సి చైర్మన్ ప్రతాపరెడ్డిలు అభినందించారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలేశం గౌడ్, ఆత్మకమిటి ఛైర్మెన్ రంగారెడ్డి, జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, స్థానిక ఎంపిటిసిలు వాజియా బేగం, మహేందర్ రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పనగట్ల శ్రీనివాస్ గౌడ్, క్లస్టర్ సర్పంచులు పిట్టల రాజు ,యాదవ రెడ్డి, కనక లక్ష్మీ చంద్రం ,వెంకట్రామి రెడ్డి, మండల రైతు కోఆర్డినేటర్ సుధాకర్ రెడ్డి వార్డ్ సభ్యులు, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఉద్యానవన శాఖ జిల్లా అధికారి సునీత, ఎంపీడీఓ శ్రీనివాస్ వర్మ,మండల వ్యవసాయ అధికారి వాసంతరవు,ఎస్ ఐ కృష్ణమూర్తి ఎయిఓ కాళిల్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు: దేశంలోనే రైతు సంక్షేమ రాష్ట్రంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని ఎంపీపీ జాప అరుణాదేవి అన్నారు. శనివారం నంగునూరు మండలం లోని ఎనిమిది క్లస్టర్ రైతు వేదకల్లో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సావాల్లో భాగంగా రైతు దినోత్సవం నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, రైతు బంధు సమితి గ్రామ కోఆర్డినేటర్ల అధ్యక్షతన సమావేశం జరిగింది. అనంతరం రైతులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, రాష్ట్ర ఆయిల్ ఫామ్ సొసైటీ రైతు ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, సోసైటి చైర్మన్లు ఎల్లంకి మహిపాల్ రెడ్డి, కోల రమేష్ గౌడ్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు వేముల వెంకట్ రెడ్డి, దువ్వల మల్లయ్య,ఇంచార్జ్ ఎంపీడీవో వేణుగోపాల్, తహశీల్దార్ దిలీప్ నాయక్,యంఈఓ తగిరెడ్డి దేశిరెడ్డి, యంఏఓ గీత, ఐకేపీ ఏపీఎం ఆంజనేయులు,పీఆర్ ఏఈ శశాంక్, ఈజీఎస్ ఈసీ పాషా, ఇరిగేషన్ ఏఈ రాజు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు: తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ ప్రాజెక్టులు కట్టడంతో భూమికి బరువైన పంటలు పండుతున్నాయని మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మద్దూరు దూల్మిట్ట మండలంలోని మద్దూరు లద్నూరు బైరాన్ పల్లి కొండాపూర్ దూల్మిట్ట రైతు వేదికలలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన రైతు దినోత్సవ వేడుకలకు ఎంపీపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వాలు రైతును పట్టించుకున్న పాపాన పోలేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ రైతు సంక్షేమం కోసం రైతు బీమా రైతు బంధు అంటే సంక్షేమ పథకాల రైతులకు వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సౌకర్యం అందిస్తున్నారని ఆయన అన్నారు రైతు సంక్షేమానికి కట్టుబడే బిఆర్ఎస్ పార్టీకి మూడోసారి అధికారం కట్టబెటలని రైతులను ఆయన కోరారు. రైతుబంధు మండల కోఆర్డినేటర్ మేక సంతోష్ కుమార్, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, పిఎసిఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, తహసిల్దార్ భూపతి, సర్పంచులు జనార్దన్ రెడ్డి, దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, బద్దిపడగ లలిత, బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, జీడి కంటి సుదర్శన్, ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య, ఏవో రామకృష్ణ, ఏఈఓ రాకేష్ పాల్గొన్నారు

నవతెలంగాణ -గజ్వేల్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైతు దినోత్సవం సందర్భంగా అహ్మదీపూర్ గ్రామంలో రైతు వేదిక వద్ద ఏర్పాట కార్యక్రమంలో క్లస్టర్ పరిధిలోని కోలుగురు శేరిపల్లి రైతులతో రైతుబంధు మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి తో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతు బంధు పథకం దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులను రాజులను చేసిన ఘనత ప్రభుత్వాన్ని దేనని తెలిపారు.

నవతెలంగాణ-చిన్నకోడూరు : రైతు శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమని సిద్దిపేట జిల్లా జడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం చంద్లాపూర్ గ్రామంలోని రైతు వేదికలో తెలంగాణ రైతు దినోత్సవ కార్యక్రమాన్ని రోజా శర్మ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వ్యవసాయ రంగంలో సాధించిన ప్రగతిని ప్రజాప్రతినిధులు, అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు, తర్వాత వచ్చిన మార్పులను ప్రజలు గమనించాలని కోరారు. రైతులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన రైతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చంద్రకళ రవి గౌడ్, లింగమూర్తి సంతోషి విక్రమాదిత్య, ఎంపీటీసీలు దుర్గారెడ్డి, లక్ష్మీయాదవరెడ్డి, సాయన్న, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల: రైతు సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండలంలో ఉన్న 7 క్లస్టర్లలో శనివారం రైతు దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ముస్త్యాల క్లస్టర్‌లో జరిగిన రైతు దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి పాల్గొని రైతు వేదికను ప్రారంభించారు. అనంతరం రైతు వేదిక ఆవరణలో సర్పంచ్ పెడతల ఎల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని, రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు అంకుగారి శ్రీధర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేశం, మండల కోఆర్డినేటర్ తాడెం రంజిత, పిఎసిఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ తాంద్ర నవీన్ రెడ్డి, వ్యవసాయ శాఖ ఏడిఏ టీ. రాధిక పాల్గొనగా చేర్యాల పట్టణ కేంద్రంలో జరిగిన రైతు దినోత్సవ వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, కౌన్సిలర్ ఆడెపు నరేందర్, పిఎసిఎస్ డైరెక్టర్ ఉడుముల బాల్ రెడ్డి, వివిధ క్లస్టర్లలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి.అఫ్రోజ్ పాల్గొన్నారు.

కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే

రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని రైతు వేదిక ఆవరణలో రైతుల సమక్షంలో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి హరీష్ రావు ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్ర ప్రజలకు మరింత సేవలు అందించాలన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక/దుబ్బాక రూరల్: మండలంలోని ఆకారం రైతు వేదిక పరిధిలోని గోసాన్ పల్లి, రగోత్తంపల్లి, బొప్పాపూర్, ఆకారం గ్రామాలకు చెందిన రైతులతో కలిసి శనివారం రైతు దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. గోసాన్ పల్లి సర్పంచ్ దొందడి లక్ష్మి, బొప్పాపూర్ సర్పంచ్ బండమీది బాలమణి మల్లయ్య, ఆకారం సర్పంచ్ కాస నాగభూషణం, ఎంపీటీసీ పోలబోయిన లక్ష్మీనారాయణ గౌడ్, స్పెషల్ ఆఫీసర్ ఎంపిఓ నరేందర్ రెడ్డి, ఏఈవో అస్మా పంచాయతీ కార్యదర్శులు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు,రైతు సమన్వయ సమితి సభ్యులు హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం ప్రజా ప్రతినిధులు, అధికారులు రైతులతో కలిసి భోజనాలు చేశారు.

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్: దేశం గర్వించే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ద ఉత్సవాల్లో రైతు వేదికగా రైతు దినోత్సవం నిర్వహించడం చాలా సంతోషకరమని సుడా చైర్మన్ మా రెడ్డి రవీందర్ రెడ్డి, ఎంపీపీ శ్రీదేవి చంద్రరావు, జెడ్పిటిసి శ్రీహరి గౌడ్, అన్నారు. శనివారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని వెంకటాపూర్, రాఘవాపూర్, చిన్న గుండవెల్లి, చింతమడక, రైతు వేదికలలో రైతు దినోత్సవం రైతులతో కలిసి జరిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు ఎంపిటిసిలు రైతుబంధు సమితి అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-సిద్ధిపేట అర్బన్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల ఇన్నాస్పల్లి మిట్టపల్లి బక్రీ చెప్యాల బూరుగుపల్లి మందపల్లి గ్రామాలలోని రైతు వేదికల వద్ద తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు వేదికలను పూలతో, లైట్లతో అలంకరించారు. పొన్నాల ఏన్నాస్పల్లి మిట్టపల్లి గ్రామాలలో రైతులు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఇన్సన్‌పల్లిలో ఎడ్లబండ్లతో హాజరయ్యారు. ఎంపీపీ సవితా ప్రవీణ్ రెడ్డి, ఇన్చార్జి ఎంపీడీవో శ్రీనివాసరావు, బీఆర్ఎస్ అర్బన్ మండల అధ్యక్షులు ఎద్దు యాదగిరి, ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ బాల్ రంగం, సర్పంచులు రవీందర్ గౌడ్, తన్నీరు రేణుక శ్రీనివాస్, వంగ లక్ష్మి, కొమ్ము రాజయ్య, ఎంపీటీసీ లు నాగుల స్రవంతి ప్రశాంత్ ,ఎద్దు మమతా యాదగిరి, బోనాల రంగం, పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు బాబు, రాజకుమార్ శ్రీలత, గీత తదితరులు పాల్గొన్నారు.

ఆశించిన స్థాయిలో స్పందన కరువు

ఉత్సవాలకు సంబంధించి రెండు రోజుల నుంచి సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేసుకుని జన సమీకరణ చేయాలన్న ప్రజాప్రతినిధుల అధికారుల ఆలోచనలకు ఆశించిన స్థాయిలో జన సమీకరణ జరగలేదు. ఇంచుమించు ప్రతి క్లస్టర్లో 1500 నుంచి 1000 మందికి తగ్గకుండా భోజనాలు ఏర్పాట్లు చేసి సమావేశాలు నిర్వహించాలనుకున్నా ఏ క్లస్టర్లో కూడా రెండు నుంచి 300కు మించి జనం రాలేదు.

నవతెలంగాణ-అక్కన్నపేట : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అక్కన్నపేట మండలంలోని జనగాం, పోతారం(జె) రామవరం, మల్లంపల్లి, అక్కన్నపేట రైతు వేదికలలో రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు, రైతులు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించి సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రౌండ్ వాటర్ డిడి సీతారాం, ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిత తిరుపతి రెడ్డి, నేషనల్ లేబర్ ఫెడరేషన్ డైరెక్టర్ దండుగుల రాజ్యలక్ష్మి, ఏఈఓలు శ్రీలత, సింధుజ, రంజిత్, కార్యదర్శులు జమున, నిర్మల, తిరుమల, సతీష్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెసరి సాంబరాజు, ఎంపీపీ లక్ష్మీ బీలు నాయక్, జడ్పిటిసి భూక్యమంగా, మాజీ మార్కెట్ చైర్మన్ అశోక్ బాబు, సర్పంచులు స్వప్న నరేష్, కత్తుల మానస, ముత్యాల సంజీవరెడ్డి, గద్దల రమేష్, ఎంపీటీసీలు వొద్దిరాల కవిత, లింగాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-వర్గల్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం అన్ని రైతు వేదికల్లో రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండలంలోని నాచారం, తునికి ఖల్సా, మాజిద్ పల్లి, రైతువేదికల వద్దకు రైతులు ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు, డబ్బు చప్పుళ్లతో ఊరేగింపుగా వచ్చి పాల్గొన్నారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, గడా ప్రత్యేక అధికారి ముత్యం రెడ్డి, ఆర్డీఓ విజయేందర్ రెడీ, ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, జెడ్పీటీసీ బాలమల్లు యాదవ్, ఎంపీపీ లత, పిఎసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణ రెడ్డి, ఎంపిడిఓ మేరీ స్వర్ణ కుమారి, రైతు బంధు సమన్వయ కర్త శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవంలో భాగంగా శనివారం దుబ్బాక మండల పరిధిలోని పెద్ద చీకోడు రైతు వేదికలో "రైతు దినోత్సవం" కార్యక్రమంలో భాగంగా అధిక సంఖ్యలో రైతులు హాజరయ్యారు. చీకోడ్ క్లస్టర్ పరిధిలోని పెద్ద చీకోడు సర్పంచ్ తౌడ శ్రీనివాస్, అచ్చుమాయిపల్లి సర్పంచ్ సోమారపు స్వప్న స్వామి, కమ్మర్ పల్లి సర్పంచ్ పర్స నరసయ్య, ఆరేపల్లి సర్పంచ్ శెట్టి సంతోషి లక్ష్మి కృష్ణంరాజు, దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట 10 వ వార్డ్ కౌన్సిలర్ కూరపాటి బంగారయ్య,11 వ వార్డ్ కౌన్సిలర్ నందాల శ్రీజ శ్రీకాంత్, చీకోడ్ ఎంపిటిసి లచ్చమ్మగారి రాంరెడ్డి, స్పెషల్ ఆఫీసర్, ఏపిఎం దాకయ్య, రైతు బంధు సమన్వయ సమితి అధ్యక్షుడు కొంగర ముత్యారెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఆస రవి, ధాత్రిక అనిల్, పిఎసిఎస్ డైరెక్టర్ చెలుకల మధుసూదన్ రెడ్డి, స్వామి కొండల్ రెడ్డి పంచాయతీ సెక్రటరీలు, ఏఈఓ,కో ఆప్షన్ సభ్యుడు ఇస్మాయిల్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట: రైతు హితమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని మార్కెట్ కమిటీ ఛైర్మన్ దోమల కొమురయ్య పేర్కొన్నారు. మండలంలోని వెంకట్రావుపేట రైతు వేదికలో జరిగిన రైతు దినో త్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. మండల వ్యవసాయాధికారి మోహన్, సర్పంచులు పాత్కుల లీలాదేవి వెంకటేశం,చిలు వేరి జ్యోతి మల్లారెడ్డి, బొడ్డు నర్సింలు,బిక్కనూరి రజిత శ్రీశైలం,రాచకొండ మంజుల సత్యనారాయ ణ, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు చిలువేరు మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బక్క కన కయ్య రైతు బంధు అధ్యక్షుడు బండారు స్వామి గౌడ్, ఉప సర్పంచ్ సురేష్ గౌడ్,ఏఈఓ నవీన్ కుమార్, మార్కెట్ కమిటీ,ఆత్మ కమిటీ డైరెక్టర్లు బిక్కనూరు సంతోష్, ఈదుగాళ్ల పర్శరాములు,సుతారి రాములు,నరిశెట్టి మల్లేశం పాల్గొన్నారు.

నవ తెలంగాణ-కొండపాక: ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల గోస తెలిసిన వ్యక్తి అని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి అన్నారు తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మండల పరిధిలోని కొండ పాక దుద్దెడ మెదనిపూర్ మర్పడగా కుకునూరుపల్లి గ్రామాల లోని రైతు వేదికల్లో రైతు దినోత్సవం సందర్భంగా రైతులతో సమావేశం నిర్వహించారు మేదినీపూర్ రైతు వేదికలో రాష్ట్ర రైతుబంధు సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు దేవి రవీందర్ అధ్యక్ష తన జరిగిన సమావేశానికి వైద్య మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజా రాధా కృష్ణ శర్మ హాజరయ్యారు. గజ్వేల్ ఏసిపి రమేష్ డి సి సి బి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి జెడ్పిటిసి అనంతుల అశ్విని ప్రశాంత్ ఎస్ఆర్ ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కోలా సద్గుణ రవీందర్ ఆరేపల్లి మహదేవ్గౌడ్ అగ్రికల్చర్ ఏడి బాబు నాయక్ ఏవో ప్రియదర్శిని సర్పంచులు పోల్కంపల్లి జయంతి నరేందర్ తాడెం దశరథం కిరణ్ కుమార్ చారి వసంతా రుషి కనకవ్వ ఐలయ్య ఎంపీటీసీలు ప్రణవి శ్రీనివాస్ రెడ్డి హరిత సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో మంత్రి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- గజ్వేల్: గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ లోని ప్రభుత్వ మున్సిపల్ చైర్మన్ యన్ సి.రాజమౌళి మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంత్రి హరీష్ రావు జన్మదిన పురస్కరించుకొని శనివారం ఉదయం మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దవాఖానలో తల్లి బిడ్డలకు పలువురు రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి హాజరైయ్యారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జగియోద్దీన్, కౌన్సిలర్లు రహీం, బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్ రెడ్డి, పంబాల అర్చన శివ కుమార్, హాస్పిటల్ సూపరిడెంట్ కిరణ్, ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంతోష్ గుప్తా డైరెక్టర్లు సయ్యద్ మతిన్, కూరాకుల సాయి, శిలసారం ప్రవీణ్, కుర్ర సాయి రెడ్డి, నాయకులు, కొన్నే రాజిరెడ్డి, షరీఫ్, బాలకుమార్ సుంకరి, రాచకొండ శ్రీనివాస్, మామిడి కృష్ణ, కొమురవెల్లి ప్రవీణ్, ఆరిఫ్, విష్ణువర్ధన్, వినయ్ రెడ్డి సాయి మహేష్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- గజ్వేల్ : పేదలకు రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అండగా ఉంటున్నారని గజ్వేల్ ఆత్మ కమిటీ డైరెక్టర్ కూరాకుల సాయి కుమార్ అన్నారు. శనివారం మంత్రి హరీష్ రావు జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి హరీష్ రావు పేదల సంక్షేమానికి తనకంటూ ఒక ముద్ర వేసుకున్నారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బాటలో పయనిస్తూ ముందుకు సాగుతున్నారు. పేదలు చిన్న మెసేజ్ చేస్తే దానికి జవాబు వెంటనే స్పందిస్తారని ఆయన గుర్తు చేశారు. పేదల మనసులో మంత్రి నిండుగా ఉంటారని ఆయన అన్నారు.

నంగునూరు-నంగునూరు : సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ప్రియతమ నాయకులు,ఆర్థిక,వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరిష్ రావు పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. నంగునూరు మండల పరిధిలోని కోనాయిపల్లి, పాలమాకుల వెంకటేశ్వర స్వామి దేవాలయాల్లో మంత్రి హరీష్ రావు ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు, సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు.రాజగోపాల్ పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో మంత్రి హరీష్ రావు 51 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 51 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. గ్రామాల్లో సైతం మంత్రి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.కేక్ ను కట్ చేసి, స్వీట్లు, పండ్లు,మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు నార్లపురం రాంమోహన్, గోవిందారం రవి,నంగునూరు మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యార్థి విభాగం,యువజన విభాగం ,మహిళలు, రైతుబంధు సభ్యులు, సోసైటి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు : దూల్మిట్ట మండల కేంద్రంలో మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలను సర్పంచ్ దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మంత్రి హరీష్ రావు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో మద్దూరు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్ పిఎసిఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్ : జగదేవపూర్ మండల కేంద్రంలో గల శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద శనివారం మంత్రి హరీష్ రావు జన్మదినం సందర్భంగా సర్పంచ్ ల ఫోరం మండలాధ్యక్షుడు రాచర్ల నరేష్,ఆత్మ కమిటీ ఛైర్మన్ గుండా రంగారెడ్డి ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలేశం గౌడ్, ఇటిక్యాల సర్పంచ్ చంద్రశేఖర్ గుప్తా,కో అప్షన్ ఎక్బల్, బిఆరెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ,మాజీ సర్పంచ్ కరుణాకర్,మండల బీఆర్ఎస్ పార్టి మండల యూత్ అధ్యక్షులు రాజు గౌడ్, కొండపోచమ్మ డైరెక్టర్ కనకయ్య, రవి,ఆంజనేయులు, ఉప అధ్యక్షుడు శ్రీను,మండల అధికార ప్రతినిధి పరమేశ్వర్, మండల సోషల్ మీడియా కన్వీనర్ బాలరాజు, వార్డ్ సభ్యులు సత్యం, అలీమ్, మహేష్, గణేష్,బాలనర్సయ్య, వెంకటేష్, యువకులు బాలకిషన్, భాను, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి







మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు.



ఎంపీటీసీ నల్లగొండ లక్ష్మి,బీఆర్ఎస్ చేరికల కమిటీ చైర్మన్ బోయినిపల్లి శ్రీనివాస్ రావు,గ్రామ బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు హాజరయ్యారు.

ఘనంగా హరీశ్‌రావు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-అమీన్‌పూర్



రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు జన్మదిన వేడుకలను శనివారం అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండు రంగారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీరంగూడ మండే మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన మంత్రి తన్నీరు హరీశ్‌రావు జన్మదినం సందర్భంగా తుమ్మల పాండు రంగారెడ్డి వైస్ చైర్మెన్ నరసింహ గౌడ్, స్థానిక బీఆర్ఎస్ కౌన్సిలర్లతో కలిసి చైర్మెన్ పాండురంగారెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి కోసం పరితపిస్తూ గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ పనిచేస్తున్న మంత్రి హరీశ్‌రావు నూరేళ్ల ఆయు ఆరోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈ వేడుకల్లో అమీన్పూర్ మున్సిపల్ వైస్ చైర్మెన్ నరసింహ గౌడ్, స్థానిక కౌన్సిలర్లు బాశెట్టి కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, బిజిలి రాజు, నదువు మల్లేశ్, మంజుల ప్రమోద్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు యూనిస్, తలారి రాములు, బీఆర్ఎస్ నాయకులు మంజుల చంద్రశేఖర్, వడ్ల కాలప్ప, లింగం గౌడ్, లక్ష్మణ్, సీనియర్ నాయకులు దాసు టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు, వివిధ కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

జిన్నారంలో బడిబాట ప్రారంభం



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండలంలో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని విద్యాశాఖ విభాగం ప్రారంభించింది. ఈ మేరకు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఆయా పాఠశాలల విద్యార్థులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయ బృందాలు, సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు, విద్య కమిటీ విభాగం ప్రతినిధులు పెద్ద ఎత్తున ర్యాలీ ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ విభాగం అధికారులు ప్రత్యేక ఎన్రోల్మెంట్ డ్రైవ్ విధివిధానాలను చేపట్టాలంటూ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తగిన సూచనలు జారీ చేశారు. ఈ క్రమంలోనే ఈనెల 3 నుండి 9వ తేదీ వరకు పాఠశాలలో ఎన్రోల్మెంట్ విస్తృతంగా నిర్వహించనున్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బడిబాట కార్యక్రమంలో భాగంగా ఎన్రోల్మెంట్ డ్రైవ్‌ను పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యుల సహకారంతో పాఠశాల పరిధిలోని అన్ని గ్రామాలలో ఇంటింటి సర్వే చేపడుతూ బడీడు పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించాలన్నారు.

అంగరంగ వైభవంగా రైతు దినోత్సవం వేడుకలు

నవతెలంగాణ-హత్నూర



మండల కేంద్రమైన హత్నూర కాసాల చింతల్చెరు క్లస్టర్లో శనివారం రైతు దినోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లేబర్ వెల్ఫేర్ చైర్మెన్ దేవేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. 9 ఏళ్ల తెలంగాణ పాలనలో రైతులు ఎంతగానో అభివృద్ధి చెందారన్నారు. రైతులకు గిట్టుబాటు ధర, పెట్టుబడి సాయం, రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత కరెంటు లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి నేరుగా రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేయడం కేవలం సీఎం కేసీఆర్ ఘనతే అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఆంజనేయులు, ఎంపీపీ వావిలాల నరసింహులు, తాసిల్దార్ పద్మావతి, ప్రాథమిక సహకార సంఘం చైర్మన్లు దుర్గారెడ్డి, దామోదర్ రెడ్డి, రైతు రైతుబంధు మండల కోఆర్డినేటర్ బుచ్చిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ సంచాలకులు అరుణ, ఏవో శ్రీనివాసరావు, ఏఈవోలు ప్రేమ్ రాజ్, వరప్రతాప్, ఎంపీడీవో శారదా దేవి, ఎంపీఓ సువర్ణ పాల్గొన్నారు.



మునిపల్లి : మండలంలోని కంకోల్ రైతు వేదికలో రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎడ్ల బండి పై రైతులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. మండల పరిషత్ అధ్యక్షురాలు శైలజ శివశంకర్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ మాత్రం రైతుల సంక్షేమానికే నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివకుమార్, సర్పంచులు విశ్వనాథం, శ్రీనివాస్, ఎడ్ల శంకర్,అశోక్, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ దీపాల వెలుగుల్లో ప్రభుత్వ కార్యాలయాలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని పటాన్‌చెరు పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం విద్యుత్ కాంతుల వెలుగుల్లో జిగేలుమంటుంది. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, భూక్ ఆఫీస్ ప్రాంగణంలోని ప్రభుత్వ కార్యాలయాలు, జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయం, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, తదితర కార్యాలయాలను విద్యుత్తు దీపాలతో అలంకరించారు. 20 రోజులపాటు నిర్వహించే దశాబ్ది ఉత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. 20 రోజులపాటు నియోజకవర్గ వ్యాప్తంగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.

విద్యార్థి దశ నుంచే క్రీడల పట్ల ఆసక్తి చూపాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు



క్రీడా రంగానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని, పటాన్‌చెరు క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు మండలం పాటి గ్రామంలో జై భజరంగ్ బలి కబడ్డీ టీం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి ఓపెన్ టు ఆల్ కబడ్డీ టోర్నమెంట్ పోటీలను శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ క్రీడా రంగానికి పెద్ద పీట వేయడంతో పాటు, క్రీడాకారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గం లో క్రీడల అభివృద్ధి కోసం ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడంతో పాటు, ఐదు ఎకరాల లో మూడు మినీ స్టేడియాలు నిర్మిస్తున్నామని తెలిపారు. దశాబ్దాల చరిత్ర కలిగిన పటాన్ చెరు మైత్రి మైదానాన్ని ఇటీవల ఏడు కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర, జాతీయ పోటీలకు మైత్రి మైదానం వేదికగా నిలుస్తుందని తెలిపారు. విద్యార్థి దశ నుండే క్రీడ రంగం పట్ల శ్రద్ధ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ ప్రభాకర్, అమీన్పూర్ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ లక్ష్మణ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకట్ రెడ్డి, స్వామి గౌడ్, ప్రజా ప్రతినిధులు, నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

కేజీబీవీ, యూఆర్ఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులకు బేసిక్ పే ఇవ్వాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

కేజీబీవీ, యూఆర్ఎస్‌లలో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు బేసిక్ పే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దశల వారీ పోరాటంలో భాగంగా శనివారం సంగారెడ్డి జెడ్పి సీఈఓ ఎల్లయ్య నారాయణఖేడ్ శాసనసభ్యులు ఎం. భూపాల్ రెడ్డిలను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వై.జ్ఞానమంజరి మాట్లాడుతూ.. మహిళలే నిర్వహిస్తున్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో మంచి ఫలితాలను సాధిస్తున్నాయని, ప్రభుత్వ పెద్దలు కూడా పలుమార్లు ప్రశంసించారన్నారు. అలాంటి పాఠశాలల్లో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు కనీస వేతనం బేసిక్ పే ఇవ్వడం లేదన్నారు. పీఆర్సీ అమలులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం అంగీకరించిన నట్టుగా బేసిక్ పే వర్తింపజేయాలని, సుప్రీంకోర్టు తీర్పు కనుగుణంగా సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తూ ఎస్ ఓ లకు ప్రిన్సిపాల్ వేతనం, పిజిసిఆర్‌టిలకు లెక్చరర్ వేతనం, సి ఆర్‌టిలకు స్కూల్ అసిస్టెంట్ వేతనం, ఇంకా తదితర క్యాడర్‌లలో పనిచేస్తున్న అందరికీ ఆయా కేడర్ వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కి, రాష్ట్ర ప్రభుత్వానికి ఈ లేఖ పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు, కోశాధికారి పి. శ్రీనివాసరావు, కార్యదర్శి బి. సాయితేజ, కేజీబీవి, యు ఆర్ ఎస్ పాఠశాలల జిల్లా కన్వీనర్ రాజేశ్వరి, కో కన్వీనర్ .కృష్ణయ్య, ఎస్ ఓ లక్ష్మాగౌడ్, నాయకులు వెంకయ్య, కృష్ణమూర్తి, జగన్మోహన్, వనజకుమారి, సలేహా బేగం తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా డిజి ఫౌండేషన్

నవతెలంగాణ-జోగిపేట



మానవసేవే మాధవసేవ అంటూ ఓ స్వచ్ఛంద సంస్థ నిరుపేదలను కాపాడేందుకు నడుం బిగించింది. ఎలాంటి భరోసా లేని నిరుపేద కుటుంబానికి మేము ఉంటామంటూ భరోసానిస్తుంది. జోగిపేట పట్టణంలో డీజీ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థను స్థానికుడైన దుద్యాల శ్యామ్‌కుమార్ ఇటీవలే ఏర్పాటు చేశారు. కీర్తిశేషులైన తన తండ్రి దుద్యాల గోపాల్, తాత డాకూరి గాలయ్య జ్ఞాపకార్థంతో సంయుక్తంగా ఈ సంస్థను ఏర్పాటు చేసి నిరుపేదలకు సేవ చేసేందుకు ముందుకు వచ్చారు. అటు తండ్రి ఇటు తాతయ్య జ్ఞాపకార్థం శ్యాం కుమార్ వారి పేరు మీద నిరుపేదలకు కొండంత అండగా నిలవాలన్నా సంకల్పంతో స్వచ్ఛంద సంస్థ పేరుతో కడుపు కాలే నిరుపేదకు బుక్కెడు బువ్వ పెట్టాలన్న ఆశతో తనకున్న ఆర్థిక స్తోమతతో ఆ కుటుంబాలను అండగా ఉండాలని కంకణం కట్టుకున్నారు. ఇందులో భాగంగా ఆందోల్ మండల పరిధిలోని సంగుపేట గ్రామంలో శనివారం రెండు నిరుపేదల కుటుంబాలకు చెందిన ఒంటరి మహిళలకు బియ్యం బస్తాలను, వంట ముడి సరుకు సామాగ్రిని తన మిత్ర బృందంలోని వెంక టేశం గౌడ్, శేఖర్, సాయిలుతో కలిసి పంపిణీ చేశారు. సమాజంలో పూట గడవని స్థితిలో అనేక కుటుంబాలు ఆహారం కోసం ఆర్తనాదాలు చేస్తున్నాయని వారిలో తన శక్తి మేర కొన్ని కుటుంబాలకు ఆహారానందించి వారికి చేయూ తనందిస్తే తన జన్మ సార్థకమవుతుందని శ్యాం కుమార్ చెప్పారు.

ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రెండో రోజైన శనివారం మల్కాపూర్‌లోని రైతు వేదిక వద్ద రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా మల్కాపూర్, మల్లెపల్లి , గోపులారం, గుంతపల్లి గ్రామాల రైతులు మహిళలు బోనాలతో, ఎడ్లబండ్లతో, అధికారులు సంబంధిత బ్యానర్ని పట్టుకొని, డప్పుల సప్పుళ్ల మధ్య నాలుగు గ్రామాల ప్రజలు కలిసి రైతు వేదిక వరకు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి స్పెషల్ ఆఫీసర్‌గా హాజరై మాట్లాడారు. రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే రైతుబంధు, రైతు బీమా, కరెంటు సకాలంలో అందే విధంగా చూస్తున్నామన్నారు. అనంతరం ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎద్దు ఏడ్చిన రైతు ఉండ కూడదని తెలంగాణ ప్రభుత్వం భూమి కలిగిన ప్రతి రైతుకు ఎకరానికి రూ.10,000 చొప్పున అందిస్తున్నదన్నారు. రైతు చనిపోతే ఆ కుటుంబం ఆపదలో పడకుండా ఐదు లక్షల రూపాయలను అందించి ఆదరణగా నిలుస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎం.విట్టల్, ఎంపీటీసీ రాందాస్, సర్పంచ్ కొత్తకాపు భాగ్యవతి, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు పాల్గొన్నారు.

క్యాట్ పరీక్షలో బుదేరా గురుకుల విద్యార్థి ప్రతిభ

నవతెలంగాణ-మునిపల్లి



ఇటీవల నిర్వహించిన క్యాట్ ఫలితాల్లో యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఎంబీఏ కోర్సుకు గాను మునిపల్లి మండలం బుదేరా గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థిని శిల్ప ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ అరిఫా తెహసిన్ తెలిపారు. బీబీఏ కోర్సు లో మూడో సంవత్సరం చదువుతున్న శిల్ప క్యాట్ పరీక్ష రాసి హైదరాబాద్ యూనివర్సిటీకి ఎంపిక అయిందన్నారు. ఈ సందర్భంగా శిల్పను ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని దాదిగూడెం గ్రామం రామ్‌నగర్ కాలనీలో గతనెల 27న భర్తపై డీజిల్ పోసి నిప్పంటించిన భార్య ఘటనలో చికిత్స పొందుతూ భర్త సుంకు నరసింహులు శుక్రవారం మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. దాది గూడెం రామ్ నగర్ కాలనీకి చెందిన సుంకు నరసింహులు, యాదమ్మ భార్య భర్తలు. అయితే రాత్రి సమయంలో ఇంట్లో నిద్రిస్తున్న నరసింహులుపై యాదమ్మ డీజిల్ పోసిని ప్పంటించింది. తీవ్ర గాయాలైన అతడిని వారి సోదరులు సంగారెడ్డి ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. గత ఆరు రోజుల చికిత్స పొందు తున్న అతడు.. శుక్రవా రం పరిస్థితి విషమించి మృతి చెందాడు. కాగా ఈ ఘటనలో బాధితుడి భార్యను పోలీసులు అదే రోజు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.



గుంతల రోడ్డుతో ఇక్కట్లు

నవతెలంగాణ-మనూర్

మండల పరిధిలోని రుద్రారం గ్రామం నుండి బోరంచ గ్రామానికి వెళ్లే బీటీరోడ్డు పూర్తిగా చెడిపోయి గుంతలుగా మారడంతో పాదాచారులు, వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని బీఎస్పీ మనూరు మండల అధ్యక్షులు అనుమాల తుకారం గ్రామస్తులతో కలిసి రోడ్డుపై శనివారం నిరసన చేపట్టారు. దెబ్బతిన్న రోడ్డును ఆర్అండ్‌బి అధికారులు వెంటనే పరిశీలించి మరమతుల చేపట్టాలన్నారు. పోచమ్మ జాతర ఉత్సవాలు కొనసాగు తున్న కారణంగా అనేకమంది భక్తులు నిత్యం జాతర ఉత్సవాలకు వస్తు పోతుంటారని.. ఈ దెబ్బతిన్న రోడ్డుతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని మర్మతులతో పాటు బీటీ రోడ్డు నిర్మించాలన్నారు. ఈ నిరసనలో సల్మాన్, బీఎస్పీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రైలు ప్రమాద మృతులకు సంతాపం

నవతెలంగాణ-జహీరాబాద్

ఒడిశాలో జరిగిన రైలు ప్రమాదంలో మృతి చెందిన వారికి శనివారం జహీరాబాద్‌లో పలువురు సంతాపం తెలిపారు. కాగా ఈ ప్రమాదం వల్లనే నేటి కేంద్ర మంత్రి పర్యటన జహీరాబాద్లో రద్దయినట్టు పార్లమెంట్ కన్వీనర్ రవికుమార్ గౌడ్ తెలిపారు. శనివారం స్థానిక అతిథి హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఒడిశా రైలు ప్రమాదం దేశ ప్రజల ను చలించివేసిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రధాని మోదీ, ఒడిశా ప్రభుత్వం ఆర్థిక సాయాన్ని ప్రకటించారన్నారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి, రామచందర్ రాజనర్సింహ, నౌ బాద్ జగన్ ,జనార్దన్ రెడ్డి ,శ్రీనివాస్ గౌడ్,సుధీర్ బండారి, శ్రీనివాస్ గుప్తా ,విజేందర్ రెడ్డి, అనిల్, సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

అప్పుల బాధలు తాళలేక ఆర్టీసీ డ్రైవర్ మృతి



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం చౌటకుంట తాండాకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకున్న ఘటన శనివా రం చోటు చేసుకుంది. ఎస్ఐ తాండ్ర వివేక్ తెలిపిన వివరాల ప్రకారం మాలోత్ మోబి(52) తండ్రి గంగ్య ఆర్టీసీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అప్పులు తెచ్చి తన ముగ్గురు ఆడపిల్లల పెళ్లిళ్లు చేసి అత్తారింటికి పంపాడు. ఆరు లక్షల అప్పు అయింది. చివరికి అప్పులు తీర్చలేక మనస్తాపం చెంది తన వ్యవసాయ పొలం వద్ద ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

అనారోగ్యంతో మహిళ ఆత్మహత్య



నవతెలంగాణ-చిన్నకోడూరు : దీర్ఘకాలిక అనారోగ్యం కారణంగా జీవితంపై విరక్తి చెంది ఇంటి నుంచి వెళ్ళిపోయిన మహిళ బావిలో శవమై తేలిన ఘటన చిన్నకోడూరు మండల పరిధిలోని మాచాపూర్ గ్రామ శివారులో చోటు చేసుకుంది. చిన్నకోడూరు ఎస్ఐ శివానందం, మృతురాలి అన్న బాలయ్య కథనం ప్రకారం మాచాపూర్ గ్రామానికి చెందిన ఎర్రోల్ల రంగవ్వ(56)కు 40సంవత్సరాల క్రితం వివాహమైంది. టిబి, సొమ్మ వ్యాధిగ్రస్తురాలు అని తెలిసి భర్త వదిలిపెట్టగా నాటి నుంచి అన్న బాలయ్య ఇంట్లో ఉంటుంది. ఈ క్రమంలో దీర్ఘకాలిక అనారోగ్యం కారణంగా జీవితంపై విరక్తి చెంది గురువారం రంగవ్వ ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి వెళ్ళిపోయింది. రంగవ్వ కోసం కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. బావిలో శవం ఉందని ఫోన్ ద్వారా సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు వెంటనే వెళ్ళి చూసి రంగవ్వ అని గుర్తించారు. బాలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివానందం తెలిపారు.

చోరీ కేసులు చేదించిన పోలీసులు



నవతెలంగాణ- కొల్చారం : మండలంలోని వరిగుంతం గ్రామంలో జరిగిన చోరీ కేసును కొల్చారం పోలీసులు చేదించారు. శనివారం కొల్చారం పోలీస్టేషన్ లో ఎస్సై శ్రీనివాస్ గౌడ్ వివరాలు వెల్లడించారు. రెండు రోజుల క్రితం వరిగుంతం గ్రామానికి చెందిన తిమయ్యగారి మొగులయ్య నివాసం తోపాటు మరో మూడు నివాస ఇళ్లలో చోరీ జరిగిందని తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలోని పోలీసు బృందం దర్యాప్తు చేపట్టగా నిందితుడు కొల్చారం మండలం నాయిని జలాల్ గ్రామానికి చెందిన నీరుడి కృష్ణ ను అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనం చేసినట్లు నిర్ధారణ అయిందని తెలిపారు. దొంగిలించిన సొత్తును అతని నుంచి రికవరీ చేసుకోవడం జరిగిందన్నారు. అనంతరం నిందితుడు కృష్ణ ను అరెస్టు చేసి రిమాండ్ చేశామని వెల్లడించారు.

హుస్నాబాద్ ఆర్డీవోను కలిసిన తహసిల్దార్లు



నవతెలంగాణ- మద్దూరు

హుస్నాబాద్ ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన బెన్ సలోన్‌ను మద్దూరు, దూల్మిట్ట తహసిల్దార్‌లు భూపతి, గోపాల్‌లు శనివారం మర్యాద పూర్వకంగా కలిసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దారులు మాట్లాడుతూ నూతనంగా హుస్నాబాద్ ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన బెన్ సలోన్‌ను కలిసి అభినందించినట్టు వారు తెలిపారు.

ప్రతి ఒక్కరూ చదువుకోవాలి

జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ-సిద్దిపేట

ఏ ఒక్క పిల్లవాడు కూడా బడికి పోకుండా ఇంటి వద్ద ఉండవద్దని, ప్రతి ఒక్కరూ చదువుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పట్టణంలోని మల్టీపర్పస్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కొన్ని వార్డులలో తిరుగుతూ పిల్లలకు, వారి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో అందుతున్న సౌకర్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ఎల్లం యాదవ్, ఉపాధ్యాయులు భగవంతయ్యా, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రైతుబాంధవుడు సీఎం కేసీఆర్



నవ తెలంగాణ నర్సాపూర్

రైతుల మేలు కోరిదే సీఎం కెసిఆర్ ప్రభుత్వమని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాకిటి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. శనివారం జరిగిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రెండో రోజు గోమారం గ్రామంలో జరిగిన రైతు దినోత్సవ వేడుకలలో పాల్గొని రైతు వేదికను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ రైతుల కష్టలు తెలిసిన నాయకుడు కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం నిజంగా మన అదృష్టమన్నారు. రైతు సంక్షేమానికి సీఎం కెసిఆర్ ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ సునీతారెడ్డి మాట్లాడుతూ రైతులందరు సంఘటితమై ఒక చోట సమావేశం ఏర్పర్చుకోవడం కోసమే రైతువేదికలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆమె అన్నారు. రైతు ప్రభుత్వానికి మనమంతా అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య మాధవరెడ్డి, ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, తహసీల్దార్ శ్రీనివాస్ చారి, ఉపతహసీల్దార్ ప్రభుదాస్, ఎంపీటీసీ నర్సింహారెడ్డి, ఉపసర్పంచ్ కాముని శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, రైతుసమన్వయ సమితి కో ఆర్డినేటర్లు, నాయకులు పాల్గొన్నారు

తహసీల్దార్ శ్రీనివాస్ చారిపై మహిళా కమిషన్ చైర్ పర్సన్ ఆగ్రహం
ప్రోటోకాల్‌పై సీఎస్‌కు ఫిర్యాదు చేస్తానని హెచ్చరిక

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో రైతు దినోత్సవ వేడుకలలో శనివారం గోమారంలో జరిగిన రైతు వేదిక ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సభ సమావేశం ఫ్లెక్సీలో ప్రోటోకాల్ ప్రకారం తన ఫోటో ఎందుకు పెట్టలేదని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాకిటి సునీతా లక్ష్మారెడ్డి ప్రోటోకాల్ పాటించని మండల తహసీల్దార్ శ్రీనివాస్ చారిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రోటోకాల్ పాటించకుండా ఇక్కడ ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ విషయంపై తహసీల్దార్‌పై సీఎస్ శాంతికుమారికి ఫిర్యాదు చేస్తానని ఆమె అన్నారు.

రైతుబంధు దేశానికి ఆదర్శం... తెలంగాణలో రైతే రాజు



నవ తెలంగాణ-చిలిపిచేడ్

రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవ వేడుకలను చిలిపిచేడ్, చిట్కుల్ రైతు వేదికల వద్ద మండల స్పెషల్ ఆఫీసర్ కాసిం, వ్యవసాయ అధికారి బాల్ రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిట్కుల్ మెయిన్ రోడ్ నుంచి గ్రామంలో వీధులలో డప్పు చప్పులతో, ట్రాక్టర్లతో, గిరిజనుల నృత్యాలు, పండగ వాతావరణం నెలకొంది. అనంతరం మండల స్పెషల్ ఆఫీసర్ కాసిం మాట్లాడుతూ రైతులు దేశానికి వెన్నెముక లాంటి వారిని రైతన్న బాగుండాలన్నారు. అనంతరం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు లక్ష్మీ దుర్గ రెడ్డి మాట్లాడుతూ రైతుబంధు దేశానికి ఆదర్శమని తెలంగాణలో రైతే రాజు కావాలని ఆమె అన్నారు. చిట్కుల్ రైతు వేదిక వద్ద రైతులు అధికారులను ప్రశ్నించారు. ధాన్యాన్ని మిల్లులకు తరలించిన తర్వాత ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అధికారులు పట్టించుకోవడంలేదని, మోసపోతున్నామని రైతు వేదిక వద్ద రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ శోభ మాట్లాడుతూ చిరుధాన్యాల పంటలు పండించాలని, కన్నతల్లి కన్నా గొప్పది మన భూమి అని ఆమె అన్నారు. మన ఉత్పత్తులు మనమే తినాలన్నారు. వరిగడ్డి తగలపెట్టవద్దని ఆమె అన్నారు. వరి గడ్డి తగలపెట్టినట్లయితే 10 సంవత్సరాల తర్వాత ఏం పంట పండించలేమని ఎన్ని బస్తాల యూరియా వేసినా భూమిలో సూక్ష్మ వ్యవస్థ నాశనం అవుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విశ్వంరస్వామి, మండల వ్యవసాయ అధికారి బాల్ రెడ్డి, సర్పంచ్ గోపాల్ రెడ్డి, ఎంపీడీవో శశి ప్రభ, ఆత్మ కమిటీ డైరెక్టర్ వీరస్వామి, వైస్ ఎంపీపీ విశ్వంభస్వామి, సోమక్కపేట్ సొసైటీ ఇన్చార్జి చైర్మన్ రామచంద్రారెడ్డి, ,, ఏపీవో శ్యాం, సర్పంచులు బుజ్జి బాయ్, బెస్త స్రవంతి లక్ష్మణ్, రాకేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ రెడ్డి, బీఆర్ఎస్ యువ నాయకుడు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జెడ్పీటీసీ



నవ తెలంగాణ-నర్సాపూర్

మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామానికి చెందిన బుద్ధుల యాదగిరి అనారోగ్యంతో మరణించిన విషయాన్ని తెలుసుకున్న జిల్లా ఆర్థిక, ప్రణాళిక సంఘం సభ్యులు, శివ్వంపేట జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, యాదగిరి అంత్యక్రియల కోసం తన స్వంత డబ్బులు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించడమే కాకుండా ఒక నెలకు సరిపడే నిత్యావసర సరుకులను కూడ అందించి, నేనున్నానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మహేష్ గుప్త మాట్లాడుతూ యాదగిరి అనారోగ్యంతో మరణించడం బాధాకరమని, బాధిత కుటుంబానికి మరింత అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ రాజీపేట పద్మ వెంకటేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ వంజరి కొండల్, వార్డు మెంబర్ పంబల్ల సంతోష్, నాయకులు దొడ్ల అశోక్, ఖదీర్, పత్రాల త్రినేష్ గౌడ్, లస్కర్ ఆంజనేయులు, జోగనీ నవీన్, శేషు, పాల్గొన్నారు.

కన్యకా పరమేశ్వరి 18వ వార్షికోత్సవానికి హాజరైన ఎంపీ



నవతెలంగాణ-చేగుంట


చేగుంట వైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ కన్యకా పరమేశ్వరి 18వ వార్షికోత్సవానికి శనివారం మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. వైశ్య సంఘం నాయకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, అనంతరం ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైశ్య సంఘం అధ్యక్షులు నగేష్ సభ్యులు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ మాసుల శ్రీనివాస్. జెడ్పీటీసీ మోదం శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సమాజ సేవలో ఆర్యవైశ్యులు ఉంటారని, అమ్మవారి కృపా కటాక్షాలు మండల ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నాను, అనంతరం రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదిన సందర్భంగా ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు , ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, తెరాస మండల పార్టీ అధ్యక్షులు వెంగళరావు, రమేష్. నదీమ్ , ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నగేష్, ఎంపిటిసి వెంకట్ లక్ష్మి , సభ్యులు కూన రాములు , హన్మయ్, రాజేశ్వర్ భలేశ్ , నాగభూషణం రాజు , మహేష్ , లింగం. లక్ష్మణ్, ప్రకాష్. శ్రీశైలం పాల్గొన్నారు,

రైతులకు కొండంత అండ కేసీఆర్

మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్

నవ తెలంగాణ-మెదక్ టౌన్ : జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుంచి రైల్వే స్టేషన్ సమీపంలో రైతు వేదిక వరకు రైతులు ట్రాక్టర్లు, ఎద్దుల బండ్లతో నిర్వహించిన ర్యాలీని మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం మెదక్ మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. 9 ఏళ్లకు ముందు తర్వాత గల తెలంగాణను చూస్తే అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నాయకులు పాల్గొన్నారు.





బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం మండలంలోని జప్తి లింగారెడ్డి పల్లి గ్రామనికి చెందిన భూపతి రెడ్డి సతీమణి కొద్ది రోజుల క్రితం మృతి చెందింది. విషయం తెలుసుకున్న శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు లింగాలకృష్ణ, మండల ఉపాధ్యక్షులు అశోక్ బాబు, సయ్యద్ అన్సర్, మల్లేశం గౌడ్, కనకయ్య, కనికి స్వామి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు ఆలస్యంతో రైతులకు అవస్థలు

- డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



నవతెలంగాణ-గజ్వేల్

వరి ధాన్యం కొనుగోలు అలస్యం వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి అన్నారు. శనివారం గజ్వేల్ మండల్‌లోని రైతులను డీబీఎఫ్ నాయకులు కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏగొండ స్వామి మాట్లాడుతూ అరుగాలం కష్టపడి పండించిన పంట వర్షంతో నేలపాలవుతోందన్నారు. వరి కోసి 20 రోజులవుతున్నా రైతులను ఎవ్వరూ పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గన్నీ బైగులు అందించి వర్షాలు పడేలోగా ధాన్యం కొనుగోలు పక్రియ పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.

విద్యుద్ఘాతానికి గురై ఆవు మృత్యువాత



నవతెలంగాణ-బెజ్జంకి

విద్యుద్ఘాతానికి గురై ఆవు మృత్యువాత పడిన సంఘటన మండల పరిధిలోని బేగంపేట గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర ఆవు మేత మేసుకుంటూ వెళ్తున్న క్రమంలో విద్యుద్ఘాతానికి గురై సుమారు రూ.70 వేల విలువైన ఆవు మృత్యువాత పడినట్టు బాధితుడు కొర్వి మహేశ్ తెలిపారు. సంబధిత అధికారులు విచారణ చేపట్టి న్యాయం చేయాలని బాధితుడు విజ్ఞప్తి చేశాడు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 5కే రన్



నవతెలంగాణ-చేర్యాల:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం చేర్యాల పట్టణంలోని పోలీస్ స్టేషన్ వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి జెండా ఊపి 5 కే రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ సత్యనారాయణ రెడ్డి, చేర్యాల, కొమురవెళ్లి, మద్దూరు ఎస్ఐ లు యూ. భాస్కర్ రెడ్డి, చంద్రమోహన్ యాదవ్, నారాయణ, పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, డాక్టర్లు, యువకులతో కలసి 5కె రన్ నిర్వహించారు. అనంతరం సీఐ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య చేర్యాల కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని,ఆరోగ్యమే మహాభాగ్యమని ఆరోగ్యం బాగుండాలంటే ప్రతిరోజు యోగా, రన్నింగ్, వాకింగ్, ధ్యానం చేయాలని సూచించారు.

జాతీయ లోక్ అదాలత్ పురస్కరించుకొని పోలీస్ వారితో సమన్వయ సమావేశం



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ కోర్టు ఆవరణలో జూన్ 10న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి సౌమ్య కోరారు. అదనపు ప్రిన్సిపల్ జూనియార్ సివిల్ జడ్జి శ్రీమతి ప్రియాంకతో కలిసి నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని పురష్కరించుకొని పోలీస్‌లతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ రాజీ పడదగ్గ కేసుల పరిష్కారం ద్వారా సత్వర సమన్యాయం కొరకు లోక్ అదాలత్ చక్కని వేదికని తెలిపారు. కావున కక్షిదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోనేందుకు సంబంధిత అధికారులు కృషి చేసి ఎక్కువ మందికి న్యాయం చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ కోర్టు పరిదిలో గల పోలీసులు మండల లీగల్ సర్వీస్ సిబ్బంది నరసింహ్మాచారి, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బెజ్జంకి క్రాసింగ్‌లో వరిధాన్యం కొనుగోళ్లు పూర్తి

- నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించి వరిధాన్యం కొనుగోళ్లు
- నిర్వహాకులను అభినందించిన సర్పంచ్ తిరుపతి



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు పూర్తి చేసినట్టు సర్పంచ్ టేకు తిరుపతి తెలిపారు. శనివారం గ్రామ సర్పంచ్ టేకు తిరుపతి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి నిర్వహాకులను అభినందించారు.నిర్దేశించిన సుమారు 5500 క్వింటాళ్ల వరిధాన్యం కొనుగోళ్ల లక్ష్యాన్ని అధిగమించి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సుమారు 6500 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామని నిర్వహాకులు తెలిపారు. సీసీ మంగ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండ



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని బేగంపేట గ్రామానికి చెందిన బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బుర్ర నిశాంత్ అంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తాడేపల్లి వద్ద గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శనివారం యూత్ కాంగ్రెస్ రీసెర్చ్ విభాగం రాష్ట్రాధ్యక్షుడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా తనవంతు సహయంగా బియ్యం, నగదందజేసి మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు అండగా నిలిచారు. నాయకులు జనాగం శంకర్,గుండ అమరేందర్ రెడ్డి,అన్నాజీ వెంకటేశ్,బుర్ర తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

బడీడు పిల్లలను బడుల్లో చేర్చాలి









నవతెలంగాణ-నంగునూరు

బడీడు పిల్లలను బడుల్లో చేర్చాలని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు పిలువు నిచ్చారు. శనివారం నంగునూరు మండలం లోని వివిధ గ్రామాల్లోని అంగన్వాడీ, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో పర్యటించి బడీడు పిల్లల వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ మండల్ బెజుగమ గ్రామంలో శనివారం డీబీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు బెజుగామ పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి గ్రామంలో ప్రైవేట్ స్కూళ్లో వద్దు ప్రభుత్వ బడులే ముద్దు అనే నినాదంతో ఇంటింటికి తిరిగి క్యాంపెన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వేణు,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో ప్రైవేటు స్కూళ్ల కు మించిన బోధన అన్ని రకాలుగా సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో సంవత్సరానికి రూ.50 వేల నుంచి రూ.60 వేలు పెట్టే ఖర్చు, రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ స్కూల్లో ఉచితంగా నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామన్నారు. బేజుగామలో ఒకటవ తరగతి నుండి 10తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంతో నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామని తెలిపారు. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు కంప్యూటర్ శిక్షణ నైపుణ్యం కూడా అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి, బాల్ రెడ్డి, నాగరాజు, నర్సింహారెడ్డి, రమేష్, గోపాల్, గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 3 నుంచి 17 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన "ఆచార్య జయశంకర్ బడిబాట" కార్యక్రమం శనివారం దుబ్బాకలో మొదలైంది. పురపాలిక కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (కేసిఆర్ స్కూల్) ప్రధానోపాధ్యాయుడు గాజుల రామచంద్రం ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం, ఎస్సీ కాలనీల వద్ద బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాసులు, మెనూతో కూడిన నాణ్యమైన భోజనం, మెరుగైన సౌకర్యాలతో విద్యా బోధన అందిస్తున్నామన్నారు. మున్సిపల్ కో-ఆప్షన్ నెంబర్ ఆస స్వామి, ఎస్ఎంసి చైర్మన్ కట్కూరి రామచంద్రం, పాఠశాల ఉపాధ్యాయులు గడ్డం బాలకిషన్, రాపల్లి రమేష్, బత్తుల బాలయ్య, మంచినీళ్ల సరస్వతి, సునీత, ఉజ్వల, పద్మ, సంధ్యారాణి, మహేందర్, రామకృష్ణ, యాదగిరి, పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి, బొగ్గులోని బండ గ్రామాలలో శనివారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మిట్టపల్లి సర్పంచ్ వంగ లక్ష్మి బొగ్గులోని బండ సర్పంచ్ లతా మాధవి శంకర్‌లు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు దాటిన పిల్లల్ని బడిలో చేర్పించాలని ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. చిన్నప్పటి నుంచి పిల్లలను పాఠశాలలకు పంపడం వలన పరిసర ప్రాంతాలు అలవాటు పడి క్రమం తప్పకుండా పాఠశాలకు వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ మంజుల, స్వప్న, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి హరీష్ రావు జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు







నవతెలంగాణ- గజ్వేల్ : మంత్రి హరీష్ రావు జన్మదినం సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బెండే మధు ఆధ్వర్యంలో నల్లవాగు హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి , ఎంపీపీ అమరావతి, జడ్పీటీసీ మల్లేశం, వైస్ ఛైర్మన్ జకి, వైస్ ఎంపీపీ కృష్ణా గౌడ్, ఆత్మకమిటి చైర్మన్ కృష్ణ రెడ్డి, రైతుబందు అధ్యక్షుడు రాజిరెడ్డి, పండరి రవిందర్ రావు,తాటికొండ మధు సుధన్ రెడ్డి కౌన్సిలర్లు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, వివిధ కమిటిల డైరెక్టర్లు ,బారాస సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- గజ్వేల్ : మంత్రి టి హరీశ్‌రావు జన్మదినం సందర్భంగా స్థానిక ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి , ఎంపీపీ అమరావతి, జడ్పీటీసీ మల్లేశం, వైస్ చైర్మన్ జకి, వైస్ ఆత్మకమిటి చైర్మన్ కృష్ణ రెడ్డి, రైతుబందు అధ్యక్షుడు రాజిరెడ్డి,వైస్ ఎంపీపీ కృష్ణా గౌడ్ ,పండారి రవీందర్ రావు ,కౌన్సిలర్లు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, వివిధ కమిటిల డైరెక్టర్లు ,బారాస సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- గజ్వేల్ : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని మంత్రి హరీష్ రావు జన్మదిన పురస్కరించుకొని పదో వార్డు కౌన్సిలర్ రహీం పేదలకు సాయం చేశారు. వార్డులోని నిరుపేదలకు ఇద్దరికీ ఐదు వేల చొప్పున 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మంచి మనసున్న మంత్రి హరీష్ రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సందర్భంగా వారు దైవాన్ని ప్రార్థించారు. ప్రజలకు సేవ మంచి మనసు ఎవరైనాభాధలో ముందు ఉంటు నిత్యం ప్రజాసేవలో ఎల్లవేళలా ముందుంటామని ఈ సందర్భంగా రహీం తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి మున్సిపల్ ఛైర్మన్ వైస్ ఛైర్మన్ ఏఎంసి ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

8న తుప్రాన్‌లో ఉమ్మడి మెదక్ జిల్లా మహాసభ



నవతెలంగాణ -గజ్వేల్

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం ఈ నెల 3 నుంచి 12వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఉమ్మడి జిల్లాల్లో మహాసభలు నిర్వహిస్తున్నామని, మాదిగ ప్రజలంతా పెద్ద ఎత్తున ఈ మహాసభల్లో పాల్గొని విజయవంతం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కో ఇంచార్జి మైస రాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కొ కన్వీనర్ ముం ద్రాథీ కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో శనివారం నాయకులు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం సుదీర్ఘ కాలంగా నడుస్తున్న ఉద్యమం కీలక దశకు చేరుకుందని అన్నారు. గత కొన్ని రోజులుగా ఎస్సీ వర్గీకరణను నిర్లక్ష్యం చేస్తూ వచ్చిన బీజేపీ కర్నాటక ఎన్నికల సందర్భంగా ఆ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేస్తూ తీర్మానం చేయడం, అలాగే కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత పట్ల సానుకూల ప్రకటన చేయడం శుభపరిణామం అన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ప్రకటనలకే పరిమితం కాకుండా ఆచరణలోకి వచ్చి రూట్ మ్యాప్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం దేశంలో ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడానికి అనుకూలమైన వాతావరణం ఉందని , ఈ సమయంలో మాదిగ ప్రజలంతా ఏకమై ఉద్యమాన్ని ఉధృతం చేద్దామని అన్నారు.అందుకోసమే ఊరూరా మాదిగ ప్రజలను కదలించడానికి ఉమ్మడి జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ నెల 8వ తేదీన తుప్రాన్ పట్టణ కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్ ప్రాంగణంలో ఉమ్మడి మెదక్ జిల్లా బహిరంగ సభను నిర్వహిస్తున్నామని, ఈ సభలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఈ సభను విజయవంతం చేయడానికి ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం నుండి మాదిగ, ఉప కులాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గజ్వేల్ మండల ఇంచార్జి ఉబ్బెని అంజనేయులు మాదిగ, మర్కు క్ మండల ఇంచార్జి చెబార్తీ మహేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నేతలు పొట్ట కర్ణకర్, చిట్యాల రవీందర్, బుర్కి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడిని విస్మరించిన కాంగ్రెస్

- చర్చనీయాంశంగా మారిన ఖర్గే ఫొటో విస్మరణ
- ఫొటో లేకుండా కార్యాలయం ప్రారంభించడంపై కాంగ్రెస్ శ్రేణుల అసహనం



నవతెలంగాణ-బెజ్జంకి

ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు ఖర్గే ఫొటోను విస్మరించి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని నాయకులు ప్రారంభించడమేంటని కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చనీయాశంగా మారింది. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కరీంనగర్ జిల్లాధ్యక్షుడు, మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జి కవ్వంపల్లి సత్యనారాయణ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. కార్యాలయ గోడపై ఏర్పాటు చేసిన జాతీయ కాంగ్రెస్ నేతల ప్రొటోకాల్‌లో జాతీయ అధ్యక్షుడు ఖర్గే ఫొటోను విస్మరించి ప్రారంభం చేయడం సరైందికాదని కాంగ్రెస్ శ్రేణులు వాపోతున్నారు. నియోజవర్గ,మండల నాయకులు పార్టీ బలోపేతానికి పని చేస్తున్నారో.. వ్యక్తిగత స్వార్థం కోసం పని చేస్తున్నారో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది.

ఆర్థిక ఇబ్బందుతో యువకుడి ఆత్మహత్య



నవతెలంగాణ-రాయపోల్

ఆర్థిక సమస్యలను తట్టుకొని జీవనం కొనసాగించలేక ఓ యువకుడు మృతి చెందిన సంఘటన రాయపోల్ మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాయపోల్ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ షారుక్ ఖాన్ (24) ఆటోడ్రైవర్‌గా పని చేసుకుంటూ కుటుంబానికి చేదోడువాదోడుగా ఉండేవాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండడం, గతంలోనే ఉన్న అప్పులు తీర్చడానికి షారుక్ తండ్రి జహంగీర్ దుబాయ్ వలస వెళ్లి రావడం జరిగింది. షారుక్ చెల్లి వివాహనికి ఉన్న కాస్తంత భూమి అమ్మితే కానీ పెళ్లి చేయలేమని తీవ్ర మనస్థాపానికి గురవుతుండేవాడు. మృతుడు షారుక్ తల్లి అనారోగ్యంతో బాధపడుతుండగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో షారుక్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడు తండ్రి జహంగీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు షేక్ మహబూబ్ తెలిపారు.

ప్రమాదవశత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-నంగునూరు

ప్రమాదవశత్తు చెరువులో పడి వ్యక్తి మరణించినాడని రాజగోపాల్ పేట ఎస్ఐ రాజు గౌడ్ తెలిపారు. నంగునూరు మండలం ముంద్రాయి గ్రామానికి చెందిన కోడూరు మల్లయ్య (62) గత మూడు రోజుల క్రితం తన దున్నపోతును మేపడానికి రాజగోపాల్ పేట పెద్ద చెరువు వద్దకు వెళ్లగా ప్రమాదవశత్తు నీటిలో పడి మరణించినాడని తెలిపారు. శనివారం ఉదయం అతని తమ్ముడైన కోదూరి చిన్న మల్లయ్య వెతకగా చెరువులో మృతుడిని చూశాడు. మృతుని కుమారుడు రోహిత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ వివరించారు.

మజ్జిగ వితరణ ముగింపు



నవతెలంగాణ-సిద్దిపేట

అలయన్స్ , మాతృశ్రీ క్లబ్ ఆధ్వర్యంలో గత 30 రోజుల నుండి శుభోదయం స్కూల్ వద్ద మజ్జిగ వితరణ చేసి, నేడు ముగింపు కార్యక్రమం నిర్వహించినట్లు ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ బెజగామ ఆత్మరాములు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 700 మంది పాదచర్లకు మధ్యాహ్నం మజ్జిగను అందించినట్లు తెలిపారు. ప్రతిరోజు సేవ కార్యక్రమంలో పాల్గొన్న వారికి జిల్లా గవర్నర్ సోమ వనజ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పెద్ది వైకుంఠం, అంజయ్య, సుజాత , విజయలక్ష్మి, వెంకట లక్ష్మి, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

నేడు దుబ్బాక ఠాణాలో ఓపెన్ హౌస్



నవతెలంగాణ-దుబ్బాక

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు దుబ్బాక పురపాలిక కేంద్రంలోని పోలీసు ఠాణా లో "ఓపెన్ హౌస్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీఐ మున్నూరు కృష్ణ చెప్పారు. శనివారం సిఐ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు జాగిలాల నైపుణ్యాల ప్రదర్శన, కేసుల చేధనకు వినియోగిస్తున్న అధునాతన టెక్నాలజీ, సాంకేతికత, బ్రీత్ అనలైజర్, ఆయుధాల ప్రదర్శన ద్వారా శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు చేస్తున్న కృషిని ప్రజలకు వివరిస్తామన్నారు. ఈనెల 4న (ఆదివారం) ఉదయం 9 గంటల సమయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మండలంలోని ప్రజలు హాజరుకావాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఎస్ఐ బత్తుల మహేందర్,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

త్రీ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో 5 కే రన్

- 5కే రన్‌లో పాల్గొన్న త్రీ టౌన్ సిఐ భాను ప్రకాష్ సిబ్బంది తదితరులు



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్.

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు శనివారం 3 టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో 5కే రన్ నిర్వహించినట్లు సిఐ భాను ప్రకాష్ తెలిపారు. సిద్దిపేట అర్బన్ మండలం ఏన్సాన్ పల్లి అంబేద్కర్ చౌరస్తా నుంచి తడకపల్లి బస్ స్టాప్ వరకు 5కె రన్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ ఆరోగ్య సిద్దిపేటలో భాగంగా ప్రతి ఒక్కరి ఆరోగ్యం గురించి, ఆరోగ్యమే మహాభాగ్యమని మంచి ఆరోగ్యం గురించి ప్రతిరోజు యోగా రన్నింగ్ వాకింగ్ ధ్యానం చేయాలని సూచించారు.

గుండెపోటుతో రేషన్ డీలర్ మృతి

- నివాళులర్పించిన నాయకులు,ప్రముఖులు



నవతెలంగాణ-చేర్యాల:

మండల పరిధిలోని ఆకునూరు గ్రామానికి చెందిన ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు బంగారు ప్రేమ్ కుమార్ తండ్రి, రేషన్ డీలర్ బంగారు జగ్జీవన్ (50) గుండెపోటుతో శనివారం తెల్లవారుజామున మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పలువురు నాయకులు, ప్రముఖులు పార్థివ దేహంపై పూల మాల వేసి నివాళులర్పించారు. జగ్జీవన్ మృతి పట్ల సంతాపం ప్రకటించి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్,జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య,ఆర్ఐ రాజేందర్ రెడ్డి, రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు సంజీవ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఏకకాలంలో రూ.లక్ష రుణమాఫీ అమలు చేశారా

- అమరవీరుల ఆశయాలు నెరవేరలేదని విమర్శ



నవతెలంగాణ-చేగుంట

తెలంగాణ అమరవీరుల త్యాగాలు నెరవేర్చకుండానే రూ.105 కోట్ల ప్రజాధనంతో కేసీఆర్ సంబరాలు చేస్తున్నారని బీఎస్పీ మండల పార్టీ అధ్యక్షులు టప్ప భానుచందర్ విమర్శించారు. మండలంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ కోసం వందలాది మంది విద్యార్థులు ఆత్మ బలిదానాలను చూడలేకనే బీఎస్పీ అధినేత్రి కుమారి మాయావతి నేతృత్వంలో ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో 38 మంది బీఎస్పీ ఎంపీలు పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లుకు మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు. అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణ కేవలం భౌగోళిక తెలంగాణనేనన్న ఆయన సామాజిక తెలంగాణ సాధించేందుకు మరో పోరాటానికి ప్రజలు సిద్ధం కావాలన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలోని ప్రజలు నేటికీ ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయపరంగా వెనుకబడి ఉన్నారని గుర్తు చేశారు. తెలంగాణలో రైతులకు రుణమాఫీ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కౌలు రైతులకు ఎందుకు న్యాయం చేయలేదని విమర్శించారు. ఒకప్పుడు ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ నేడు,అప్పుల తెలంగాణగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో బాల్ నర్సయ్య కుమ్మరి రాములు,ఎల్లం, నర్సింలు, వినోదు, తదితరులు పాల్గొన్నారు.

పుస్తె మట్టెలు అందజేసిన జెడ్పీటీసీ



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట్ మండలం లోని చెలిమెడ గ్రామంలో బొమ్మని పోచయ్య బొమ్మని సావిత్రి కూతురి స్రవంతి వివాహానికి నిజాంపేట్ జెడ్పీటీసీ పంజా విజయకుమార్ పుస్తె మట్టెలు అందజేశారు. కరోనా టైంలో ఎంతోమంది పేదలను ఆదుకున్న ఆపద్బాంధవుడు విజయ్ కుమార్ గ్రామస్తులు కొనియాడారు. మండలంలోని ఏ చిన్న ఇబ్బందులు గురైన ఫోన్ చేసిన వెంటనే స్పందించి ఆదుకునే వారన్నారు ఇలాంటి వ్యక్తికి ఎల్లప్పుడూ దేవుని ఆశీస్సులు ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో చెలిమెడ సర్పంచ్ నరసింహారెడ్డి ఉపసర్పంచ్ తుమ్మల రమేష్ నిజాంపేట్ మండల ముదిరాజ్ అధ్యక్షులు జాలపోచయ, ఎమ్మార్పీఎస్ టీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు వెల్దుర్తి వెంకట్ గౌడ్, బొమ్మని కిష్టయ్య ,బొమ్మని శ్రీనివాస్, నాలం స్వామి గౌడ్, బండ దేవరాజ్, బొమ్మని కనకరాజు, కోతి రాములు, బొమ్మని రాజు, గొల్ల మల్లయ్య , బొమ్మని మహేష్, తదితరులు పాల్గొన్నారు.

నటరాజ్ బిన్నీ రైస్ మిల్లులో అగ్నిప్రమాదం

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల పట్టణ శివారులోని నటరాజ్ మోడ్రన్ బిన్నీ రైస్ మిల్లులో శనివారం మరమ్మతుల నిమిత్తం వెల్డింగ్ చేస్తుండగా నిప్పురవ్వలు ఎగిరి వడ్ల బస్తాలపై పడటంతో మిల్లులో ఒక్కసారిగా మంట లు చెలరేగాయి. మంట లు ధారాళంగా వ్యాపిస్తుందడంతో పోలీసు, అగ్నిమాపక సిబ్బందికి మిల్లు యజమాని సమాచారం ఇవ్వడంతో ఫైర్ ఇంజన్ అక్కడికి చేరుకొని మంటలు ఆర్పడంతో పెను ప్రమాదం తప్పింది. అగ్ని ప్రమాద సమయంలో మిల్లులో దాదాపు 96,000 టన్నుల ధాన్యం ఉందని, దాదాపు రూ. 80 లక్షల ఆస్తి నష్టం జరిగిందని మిల్లు యజమాని బుచ్చిరాములు తెలిపారు.

ఫిషర్మెన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా పిట్ల సత్తయ్య

నవతెలంగాణ-తొగుట



కాంగ్రెస్ పార్టీని పటిష్టపరిచేందుకు తన వంతు కృషి చేస్తానని పిట్ల సత్తయ్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ మత్స్య కార్మిక విభా గం మండల అధ్యక్షుడిగా కానుగల్ గ్రామానికి చెందిన పిట్ల సత్తయ్యను నియమిస్తున్నట్టు దుబ్బా క నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీని వాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఫిషర్మెన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాక తిరుపతి ముదిరాజ్ నియామక పత్రం అందజేశారు.

ధాన్యం కొనుగోలు చేయడం లేదని నిరసన

నవ తెలంగాణ-దౌల్తాబాద్

మండల వ్యాప్తంగా దౌల్తాబాద్, తిర్మలాపూర్, ముబారాస్ పూర్, దొమ్మాట క్లస్టర్లలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రభుత్వంపై రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ధాన్యం కొనుగోలు చేయడం లేదని రైతులు నిలదీశారు. రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల్లో పడిగాపులు కాస్తున్నా కొనుగోలు చేయకుండా ఈ సంబరాలేంటని రైతులు మండిపడ్డారు. ఆకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారం ఇస్తామని స్వయంగా కేసీఆర్ చెప్పినా ఇప్పటివరకు అందలేదని తెలిపారు. వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామని చెప్పి ఇప్పటివరకు ఆ ఊసే ఎత్తడం లేదని నిలదీశారు. రైతుల నిలదీతతో ఏం సమాధానం చెప్పాలో తెలియక అధికారులు, బీఆర్ఎస్ నేతలు తల పట్టుకున్నారు. తమది రైతు ప్రభుత్వం అని చెప్పుకునే బీఆర్ఎస్ పార్టీకి అదే రైతుల నుంచి వ్యతిరేకత రావడం ఇబ్బందికర పరిస్థితిగా మారింది. కార్యక్రమాల్లో ఎంఈఓ నర్సవ్వ,ఎంపీఓ గాఫూర్ ఖాద్రీ, ఐకేపీ ఏపీఎం ఆస కిషన్, ఏవో గోవిందా రాజులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గ సభ్యులు,ఆయా గ్రామాల సర్పంచ్లు,ఎంపీటీసీలు రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నేడు దూల్మిట్టలో 5కే రన్



నవతెలంగాణ-మద్దూరు

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సిద్దిపేట కమిషనర్ ఆదేశాల మేరకు మద్దూరు పోలీస్‌ల ఆధ్వర్యంలో ఆదివారం దూల్మిట్ట మండల కేంద్రంలో ఉదయం 5 గంటలకు 5కే రన్ నిర్వహించనున్నట్లు ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు. దూల్మిట్ట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి 5కే రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు మండలంలోని యువతీ యువకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని 5కే రన్‌ను విజయవంతం చేయాలని కోరారు.

డిప్యూటీ కలెక్టర్‌గా వట్‌పల్లి తహసీల్దార్

నవతెలంగాణ వట్ పల్లి



వట్ పల్లి మండల తాసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న రాధా బాయ్ డిప్యూటీ కలెక్టర్గా పదోన్నతి పొందింది. గిరిజన కుటుంబంలో జన్మించి ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగరీత్యా రెవిన్యూ డిపార్ట్మెంట్లో ఉద్యోగ స్తురాలుగా బాధ్యతలు చేపట్టి అంచలంచలుగా పదోన్నతులు పొందుతూ వివిధ ప్రాంతాలలో తాసిల్దారుగా విధులు నిర్వహిస్తూ న్యాల్కల్ మండలం నుండి వట్ పల్లి తాసిల్దారుగా గత సంవత్సరము నవంబర్ నెలలో బదిలీపై వచ్చి ఏడు నెలలు కావస్తున్నది. వట్ పల్లిలో తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ప్రజల చేత మన్నానాలు పొందుకున్నది. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేసింది. రైతులకు సంబంధించిన భూవివాద సమస్యలను త్వరితగతిన పరిష్కరించి బాధితుల సంఖ్యను తగ్గించింది. వట్ పల్లి తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్నప్పుడు డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి రావడము చాలా తృప్తిగా ఉన్నది అన్నారు. మండల ప్రజలు అందించిన సహకారాన్ని ఎప్పుడు మర్చిపోలేను అన్నారు.

ఖాళీ బిందెలతో మహిళల నిరసన

నవతెలంగాణ-టేక్మాల్



మండల పరిధిలోని కాదులూరు గ్రామంలో శనివారం రైతు వేదికలో రైతు దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమం నిర్వహించడానికి ముందుగా గ్రామ కూడలి వద్ద మహిళలు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు గ్రామంలో మిషన్ భగీరథ నీరు రావడం లేదని, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం లేదని నినాదాలు చేశారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని రోడ్డుపై బైఠాయించారు. నాయకులు మహిళలకు సర్ది చెప్పడంతో వివాదం సర్దుమణిగింది.

మృతుల కుటుంబాలకు చేయూత



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలోని చౌటపల్లికి చెందిన ఎరుకల కృష్ణ, సంజయ్, సురేష్, వాసు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శనివారం వారి కుటుంబాన్ని మానవత ప్రతినిధులు కలిసి పరామర్శిచారు. ఈ సందర్భంగా వారికి క్వింటాల్ బియ్యం, నిత్యవసర సరుకులు అందించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు చుంచు పరంధాములు, సంస్థ ప్రతినిధులు చుంచు శంకర్, గాదర్ల నాగభూషణం, జనగామ భాస్కర్ రావు, బల్గూరి లక్ష్మణ రావు, ఇళ్ళందుల రామచంద్రం, మంద మల్లేశం, కొలుకూరి హన్మయ్య, గంటల ఐలవ్వ తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు సరే.. రైతు వేదికలో శునకం ఏందిసారూ..



నవతెలంగాణ దుబ్బాక రూరల్

దుబ్బాక మండలంలోని తిమ్మాపూర్ రైతు వేదికలో శనివారం రైతు దినోత్సవంలో శునకం దర్జాగా తిరుగుతున్నా ఎవ్వరూ పట్టించుకోవలేదు. రైతు వేదికలో అందరి ముందే సంచిరిస్తున్న శునకాన్ని ఎవరూ పట్టించుకోలేదు. రాష్ట్రంలో శునకాల దాడి ఎక్కువవుతున్న తరుణంలో ఇలాంటి వింత దృశ్యం కనిపించడం చర్చనీయాంశంగా మారింది. అధికారుల పని తీరుపై రైతులు అసహనం వ్యక్తం చేశారు.

సఫాయి కార్మికులతో అడిషనల్ కలెక్టర్ ముచ్చట

నవతెలంగాణ ములుగు



రాష్ట్ర అవతరణ దినోత్సవం లో భాగంగా ములుగు రైతు దినోత్సవ వేడుకల్లో అడిషనల్ కలెక్టర్ ముజామిల్ ఖాన్ పాల్గొన్నారు అనంతరం భోజన సమయంలో సపాయి కార్మికులతో ముచ్చటించారు వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు అడిషనల్ కలెక్టర్ వారి సమస్యలను తెలుసుకోవడంతో అక్కడున్న సపాయి కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు

ఆరోగ్యానికి వ్యాయామం ఎంతో అవసరం

నవ తెలంగాణ రాయపోల్

మానవులు ఆరోగ్యంగా ఉండాలంటే శరీరానికి వ్యాయామం ఎంతో అవసరమని రాయపోల్ ఎస్ఐ షేక్ మహబూబ్ అన్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల భాగంగా 5 కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పోలీస్ వ్యవస్థను బలోపేతం చేస్తూ రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడటంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రం ఏర్పడిన పడిన 10 సంవత్సరాలలో కొత్త జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేసి నూతన పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీస్ శాఖలో నూతన ఉద్యోగాలను కల్పించడం జరిగిందన్నారు. మనం ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం తప్పనిసరి చేయాలని ప్రతిరోజు వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఉపసర్పంచ్ మల్లేష్,ఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇప్ప దయాకర్, కల్లూరి శ్రీనివాస్, సందీప్ రెడ్డి, ఆనందరావు, స్వామి గౌడ్, జీవన్ రెడ్డి, పోలీస్‌లు పాల్గొన్నారు.

